# పాలిసెట్ ఫలితాలు విడుదలయ్యాయి



హైద్రాబాద్ మే 23 : తెలంగాణ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన పాలిసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షలో 82.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 79.92 శాతం మంది, బాలికలు 86.38 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో వరంగల్?కు చెందిన నామాల లోకేశ్? ఫస్ట్? ర్యాంక్, సూర్యాపేటకు చెందిన బానోతు హేమనాథ్ సెకండ్ ర్యాంక్ సాధించారు. పాలిసెట్?కు హాజరైన అభ్యర్థులు తమ హాల్? టికెట్? నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి ఫలితాలను పొందొచ్చు.

# నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెల్లనున్నమాతృదేవోభవసత్సంగం



మేడ్చల్ మే 23;శ్రీ రామలింగేశ్వర కాలనీ కీసర మండలం మాతృదేవోభవ సత్సంగ్ బ్రాంచ్ కార్యాలయంలో జరిగింది .ప్రతి శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు చర్చగాన్ని చేయడం జరుగుతుందని వ్యవస్థాపక అధ్యక్షులు కే బి శ్రీధర్ సమక్షంలో మాతృదేవోభవ సత్సంగం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా ప్రస్తుత అధ్యక్షురాలు డాక్టర్ శివలింగ నాగ ఉదయ లక్ష్మి మాట్లాడుతూ మాతృదేవోభవ సంస్థ నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు అన్నదానం విద్యాదానం వృద్ధులకు సేవ చేయడం మాతృదేవోభవ సంస్థ నుంచి జరుగుతుందని ఆమె ప్రకటించారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మాతృదేవోభవ సత్యం సంస్థను ముందుకు తీసుకెళ్లాలని దుడ సంకల్పంతో ఉన్నామని ఆమె అన్నారు ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో కొన్ని మార్పులు చేస్తామని ఉదయ్ లక్ష్మి చెప్పారు ప్రస్తుతం మాతృదేవోభవ సభ్యులందరికీ రద్దుచేసి నూతనంగా ఎవరు సేవా తత్పరతో ఎవరు సేవా తత్వరుతో
కార్యదీక్షతో ఉంటారు వారిని దీవించడం జరుగుతుంది. ఒక క్రమశిక్షణ తో పదవులను ఇవ్వడం జరుగుతుందన్నారు.పదవులు అన్ని రద్దు చేసి కొత్త బాడీని నియమిస్తామని ,పాతవారికి ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది కావున సభ్యులందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు. అదేవిధంగా ఒక పేద విద్యార్థిని అవంతిక అనే అమ్మాయికి జన్మదిన వేడుకలు చేయడం మాతృదేవోభవ సంవత్సరంలో జరిగింది అనేక సేవా కార్యక్రమాలతో ముందు పెడతామని ఉదయ లక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమానికి వ్యవస్థాప అధ్యక్షులు కే బి శ్రీధర్ సామాజిక తత్వవేత్తలు నేతాజీ బాలరాజు అలాగే సత్యనారాయణ విచ్చేసి సభను జయప్రదం చేశారు.

# సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా పద్మాచారికి ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం

**సమాజ సేవకు జాతీయ స్థాయి గౌరవం**

**భారత్ సమాజ సేవ రత్న అవార్డు -- 2026" అందుకున్న ఏ. పద్మాచారి**

**మాజీ కేంద్ర మంత్రుల సమక్షంలో ఘన సత్కారం**

**సమాజ సేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతానన్న పద్మాచారి**

న్యూఢిల్లీ మే 23 : సమాజ సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న ఏ. పద్మాచారికి ప్రతిష్టాత్మకమైన "భారత్ సమాజ సేవ రత్న అవార్డు -- 2026" ప్రదానం చేయబడింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ అవార్డును ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్ ఘనంగా అందజేసింది.
ఈ అవార్డును మాజీ కేంద్ర మంత్రి ప్రొఫెసర్ మురళీ మనోహర్ జోషి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (ఎన్సీబీసీ ) చైర్మన్ జనార్దన్ సింగ్ సిగ్రీవాల్, ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్సీ సురేందర్ చౌదరి, ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జ్ఞానేంద్ర విశ్వకర్మ, అలాగే హెచ్.హెచ్. మహారాజా శ్రీమంత్ రామ్‌లక్ష్మణ్ సింగ్ పాల్గొన్నారు.




సమాజ సేవ, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, సామాజిక సేవకులు, ఎన్జీవోలు, బ్యూరోక్రాట్లు మరియు వినోద రంగ ప్రముఖులను ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం సత్కరిస్తూ వస్తోంది.
ఈ సందర్భంగా ఏ. పద్మాచారి మాట్లాడుతూ, తన సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవించిన ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను, సమాజ సేవలో ఇంకా ఎక్కువ అంకితభావంతో పనిచేయాలనే ప్రేరణను ఇచ్చిందని పేర్కొన్నారు.

# మర్పల్లి రోడ్డు వెడల్పు కారణంగా టౌన్ లో కరెంటు అంతరాయం ఉంటుంది ప్రతి ఒక్కరు సహకరించాలి అంటున్న ఏఈ రామచంద్రయ్య



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 23(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి టౌన్ లో24 05 2026 రోజు ఉదయం 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 కటి గంటల వరకు మర్పల్లి టౌన్ లో (రోడ్డు వెడల్పు కారణంగా ఇంటర్ పోల్స్ షిఫ్టింగ్ విషయమై )కరెంటు ఉండదు ప్రభుత్వ ఆదేశాల మేరకు అభివృద్ధి విషయంలోమర్పల్లి టౌన్ ప్రజలు పెద్దలు అధికారులు ప్రతి ఒక్కరూసహకరించగలరు అని మర్పల్లి ఏ ఈ రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు

# హైదరాబాద్ టు తిరుపతి" - గుంటూరు వెళ్లకుండానే నల్లగొండ, కడప మీదుగా నయా ట్రైన్!

## చర్లపల్లి స్టేషన్ నుంచి తిరుపతికి మరో ట్రైన్ - కొత్త రూట్‌లో ప్రారంభం!

హైద్రాబాద్ మే 23 - హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లాలంటే వెంకటాద్రి, నారాయణాద్రి, పద్మావతి ఎక్స్?ప్రెస్ రైళ్లున్నాయి. ఇందులో పద్మావతి ఎక్స్ ప్రెస్ వరంగల్, ఖమ్మం, విజయవాడ మీదుగా వెళ్తే, వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ మహబూబ్?నగర్, గుత్తి జంక్షన్ల మీదుగా తిరుపతి చేరుకుంటుంది. ఇక నారాయణాద్రి ఎక్స్ ప్రెస్ నల్లగొండ, గుంటూరు మీదుగా వెళ్తుంది. ఈ నేపథ్యంలో నల్లగొండ మీదుగా గుంటూరు వెళ్లకుండానే కడప మీదుగా సరికొత్త మార్గంలో తిరుపతికి మరో ట్రైన్ వచ్చేసింది. ఈ మేరకు హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ రెగ్యులర్ చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే వెల్లడించింది. ఈ రైలు ప్రతి గురువారం తిరుపతి నుంచి, ప్రతి శుక్రవారం చర్లపల్లి నుంచి బయల్దేరుతుంది.



# అంబేద్కర్ రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం..

## రాజ్యాంగం కాపాడటమే రాహుల్ గాంధీ ప్రయత్నం..

## రాజ్యాంగం తియ్యాలని బీజేపీ కుట్ర పన్నుతుంది

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైద్రాబాద్ మే 23 : అంబేద్కర్ రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం.. రాజ్యాంగం కాపాడటమే రాహుల్ గాంధీ ప్రయత్న మని,
కానీ రాజ్యాంగం తియ్యాలని బీజేపీ కుట్ర పన్నుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. శనివారం గందగి భవన్ లో మీడియా సమావేశం లో మాయెలాడుతూ
రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడాలని కోరుతున్నారన్నారు.
నెహ్రూ క్యాబినెట్ లో రాజ్యాంగం ప్రవేశ పెట్టారు.. ఓటు తోనే దేశంలో అభివృద్ధి మొదలైంది..
మనిషికి కావాల్సింది నిత్యవసరలు,అభివృద్ధి అదే గాంధీ కుటుంబం చేసుకుంటూ వస్తుందన్నారు.
ఇందిర గాంధీ ప్రభుత్వం బ్యాంకుకు ఏర్పాటు చేసు సెక్యూరిటీ కల్పించారు.. రాజీవ్ గాంధీ ఫౌండేషన్ తోనే టెలిఫోన్,సైబర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది..
దేశంలో ఓటు హక్కు ఇవ్వడమే కాదు.. హక్కులను కల్పించింది గాంధీ కుటుంబం..
సోనియా గాంధీ సూచనలతో ఆర్థిక సంస్కరణలు ఆనాడు మొదలయ్యాయి..
ఎన్నికల తర్వాత కూడా రాజకీయం సంబంధం లేకుండా అభివృద్ధి పథకాలను, సుపరిపాలన ను ముందుకు తీసుకెళ్లారు...
దేశ అభివృద్ధికి కారణం కాంగ్రెస్ పార్టీ హే..
2019లో ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకొని ఓటు చోరీ చేసి అధికారంలోకి వచ్చరు..
ఓటు హక్కును చోరీ చేసి బిజెపి మోసగిస్తుందని రాహుల్ గాంధీ ముందు నుంచే చెబుతున్నారు..
ఎంపీ ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే బీజేపీ అధికారంలోకి వస్తుంది..
మనుషుల స్వేచ్ఛ,స్వతంత్రం నిర్వీర్యం చేస్తూ మభ్య పెడుతున్నారు
బిజెపి అధికారంలోకి రాకముందు 54కోట్ల అప్పు ఉండేది.. ఇప్పుడు1లక్ష40కోట్ల అప్పు ఉంది..
రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసమే



మంచిగుండాలని కోరుకునే కుటుంబం..
గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసే కుటుంబం..
రాహుల్ గాంధీ 10ఏళ్ల క్రితమే ప్రధాని అయ్యే వారు..
మన్మోహన్ సింగ్ కి అవకాశం ఇచ్చరూ.. ఆయన సేవలు ఉపాధి హామీలు, ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించారు..
గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థను బలపరిచింది గాంధీ కుటుంబం..
మోదీ ఓటు చోరీ చెయ్యడమే కాదు.. రాజ్యాంగం ఎత్తివేయాలని చూస్తున్నారు....
బీజేపీ లో దేశ ప్రజలకు మేలు చేసేవారు లేరు..
నేను మా సంగారెడ్డిలో సీతారామ కళ్యాణం బ్రహ్మాండంగా చేస్తాను.... బీజేపీ వాడు ఒక్కడు తెలంగాణ లో చెయ్యరు..
22వేల కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి..? విద్యార్థులు ఉద్యోగాలపై అడగకుండా భజరంగ్ దళ్ హిందూ అని తిరుగుతున్నారు..
ఓట్లుదొంగలిస్తున్నారు.. దేశ ప్రజలు గమనించాలన్నారు.
రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేసుకోవాలి..
ఓటు చోరీ పై కోట్లాడే నాయకుడు ఒక్కడే..

ఏపీకి ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి..
తెలంగాణ ఇస్తా అని ఇక్కడ ఇచ్చారు... ఏపీలోనూ మూడు ప్రధాన హామీలు నెరవేరుస్తారు..
డి లిమిటేషన్ అయిన కూడా కాంగ్రెస్ ఎంపీలను గెలిపించుకోవాలి..
300ఎంపీ సీట్లు కాంగ్రెస్ కి ఇస్తే రాజ్యాంగం కాపాడుకుంటారు...
డిలిమిటేషన్ అయితే 800సీట్లలో 500సీట్లు కాంగ్రెస్ కి రావాలి...
తెలుగు రాష్ట్రాల ప్రజలారా కాంగ్రెస్ కి ఓటు వెయ్యండి..
ఉమ్మడి రాష్ట్రాన్ని కాంగ్రెస్ అభివృద్ధి చేసింది..
తెలుగు రాష్ట్రాల ఎంపీ సీట్ల తోనే యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో వచ్చింది..
కక్రోచ్ పార్టీ బీజేపీ 11ఏళ్ల పాలనపై కోట్లాడుతుంది..
గాంధీ ఫ్యామిలీ చరిత్ర సైతం చూడాలి..
దేశంలో రాహుల్ నీ ప్రధాని చెయ్యాలని కోరుతున్నారు.. మోదీకి అహంకారం పెరిగిపోయింది.. పాలన మీద ఆలోచన లేదు..ప్రజలు గుడ్డిగా ఓటు వేస్తారు.. ఓటు వేయకుండా ఓటును స్వతహాగా గుద్దుకుని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని జగ్గా రెడ్డి విమర్శించారు.

# బొగత జలపాతం వద్ద పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు : కలెక్టర్ హేమంత్



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 23** టూరిజం సీజన్‌లో ములుగు జిల్లాకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.
శనివారం వాజేడు మండలం చీకుపల్లి గ్రామంలోని బొగత జలపాతాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సందర్శించి, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.
పర్యాటక సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, సీసీ కెమెరాలు, పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతాల సమాచారం తెలిసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్, ఐఏఎస్

## హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -23( ప్రజా బలం ప్రతినిధి)**భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ ఎస్ లోకేష్ కుమార్ ఆదేశించారు.




రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై శనివారం హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ ఎస్ లోకేష్ కుమార్ ఐఏఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు

సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మే 23 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, గూడెం మహిపాల్ రెడ్డి లతో కలిసి శనివారం కలెక్టర్ ప్రతీక్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన సమస్యలు, అభివృద్ధి పనుల పై చర్చించారు. జహీరాబాద్ నుండి బోనస్పూర్ వయా షేకాపూర్ , గౌసాబాద్ వయా మొగుడంపల్లి, జహీరాబాద్- ఎల్గోయి, దిగ్వల్ వయ ఈదులపల్లి, మేదపల్లి, ఝురాసంగం రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు జరగడంతో పాటు ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. జహీరాబాద్ పట్టణంలో గత ప్రభుత్వంలో నిర్మించిన వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలన్నారు. జరా సంఘం మండల కేంద్రంలో ఎలక్ట్రిక్ పోల్స్ షిఫ్టింగ్ చేసి రహదారి విస్తరణ పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గం లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవరెడ్డి , తదితరులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి



**జహీరాబాద్, మే 23 ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో, ముఖ్యంగా రహదారులు భవనాల రంగాన్ని అద్భుతమైన ప్రగతి పథంలో నడిపించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవకే అంకితమైన వారి నాయకత్వం రాష్ట్రానికి ఎంతో గర్వకారణం అన్నారువారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాసేవలో నిరంతరం ముందడుగు వేయాలని పేర్కొన్నారు.

# రాజ్యసభలో తగ్గనున్న బలం

విజయవాడ, మే 23, ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల నుంచి ఖాళీ అవుతున్న 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ వెలువడింది. జూన్ 18న పోలింగ్ జరగనుంది. అయితే ఏపీ నుంచి ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమికి ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కూటమికి ఏకపక్ష బలం ఉండడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఛాన్స్ లేదు. ఈ నాలుగు పదవులను కూటమి పార్టీలు పంచుకోనున్నాయి. అయితే ఇప్పటివరకు రాజ్యసభలో ఏపీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం ఉండేది. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ముగ్గురు సభ్యుల బలం తగ్గనుంది. దీంతో నాలుగు స్థానాలు మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మిగలనన్నాయి. అదే టైంలో కూటమికి రాజ్యసభలో బలం ఏడింటికి చేరనుంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం 11 మంది ఎంపీలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 మంది సభ్యులతో బలీయమైన శక్తిగా ఉండేది.. 2024 సార్వత్రిక ఎన్నికల సమయానికి ఆ పార్టీ బలం 11 మంది రాజ్యసభ సభ్యులు. సంపూర్ణ బలంతో ఉన్న ఆ పార్టీకి అప్పట్లో ఉపశమనమే. రాష్ట్రంలో శాసనమండలి, కేంద్రంలో రాజ్యసభ ద్వారా రాజకీయం చేయదలచుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే ఏపీలో కూటమి వచ్చిన తర్వాత చాలామంది రాజ్యసభ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామాకు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం ఏడుకు తగ్గిపోయింది. చివరకు పార్టీలో నెంబర్ 2 గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. మిగిలిన ఏడింటిలో ముగ్గురు సభ్యులు ఇప్పుడు పదవి విరమణ చేస్తున్నారు. దీంతో వైసిపి బలం నాలుగుకు పడిపోనుంది. అదే సమయంలో కూటమి బలం ఏడుకు చేరుకోనుంది.

# వర్గాలు... గ్రూపులు యధాతధం

నెల్లూరు మే 23, నెల్లూరులో జరగాల్సిన టీడీపీ మహానాడు ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు చర్యల్లో భాగంగా క్యాన్సిల్ అయిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అదే మహానాడును హైబ్రిడ్ పద్ధతుల్లో మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో తక్కువ మంది సభ్యులతో జరుపబోతున్నారు. మరీ విపరీతమైన ఆర్భాటాలు లేకుండా ఈసారి మహానాడు జరగబోతోంది. అంతా ఓకే కానీ నెల్లూరులో జరగాల్సిన మహానాడు క్యాన్సిల్ కావడం మాత్రం అక్కడ టిడిపిలో నెలకొన్న వర్గ పోరును పరిష్కరించే ఛాన్స్ లేకుండా చేసింది అనే వాదన వినబడుతోంది.

నెల్లూరు టీడీపీలో ఎవరి వర్గం వారిదే..!

చిన్న చిన్న సమస్యలు ఉన్నా కూటమి రాష్ట్రవ్యాప్తంగా బలంగానే ఉంది. కొన్నిచోట్ల టిడిపి జనసేన నేతల మధ్య ఇగో ప్రాబ్లమ్స్ ఉన్నప్పటికీ చెయ్యి దాటిపోయి పరిస్థితి అయితే లేదు. కానీ నెల్లూరులో పరిస్థితి వేరు. అక్కడ టీడీపీ నేతల్లోనే సామరస్యం చాలా తక్కువ. కారణం చాలా శక్తివంతమైన లీడర్లందరూ ఆ జిల్లాలోనే ఉండడం. మంత్రి నారాయణ, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, అనం ఫ్యామిలీ, వేమూరి కుటుంబం, సోమిరెడ్డి ఇలా బలమైన లీడర్లు అందరూ అక్కడే ఉండడం కూటమి అబ్స్ ల్యూట్ మెజారిటీలో ఉండడంతో అక్కడ పైచేయి కోసం ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

జిల్లాపై పట్టు కోసం ప్రయత్నిస్తున్న నేతలు

పి. నారాయణ- మంత్రి

ఆనం రామనారాయణ రెడ్డి ఫ్యామిలి

కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నేతల మధ్య ఉన్న విభేదాల కారణంగా వారి వారి అనుచరుల ముద్రతో కుర్ర కారు చేస్తున్న హల్చల్ సోషల్ మీడియా పోస్టుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఎప్పటికీ సీఎం చంద్రబాబు దీనిపై దృష్టి పెట్టి ఒకటికి రెండుసార్లు వార్నింగ్ ఇచ్చారు. గతంలో నెల్లూరులో పదికి పది సీట్లు సాధించిన వైసిపి 2024 ఎన్నికల్లో పూర్తిగా దెబ్బతింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే వచ్చే ఎన్నికల్లో తమకు అలాంటి పరిస్థితి రాకుండా ఉండటం కోసం టిడిపి అధిష్టానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా స్థానిక అగ్రనేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టడం కోసం, నేతల మధ్య సామరస్యం తేవడం కోసం మహానాడును శ్రీకాకుళం నుంచి నెల్లూరుకి షిఫ్ట్ చేశారు అనే ప్రచారం ఉంది.మహానాడు ఏర్పాట్లలో కచ్చితంగా అక్కడ స్థానిక నేతలు అందరూ కలిసి పనిచేయాల్సిన పరిస్థితి ఉంటుంది కాబట్టి వారందరినీ ఒకే తాటిపైకి తేవడానికి ఇదో మంచి అవకాశం అని టిడిపి అధిష్టానం భావించింది. కానీ ఇప్పుడు సడన్‌గా మహానాడుని మంగళగిరికి షిఫ్ట్ చేయాల్సిన పరిస్థితి రావడంతో టోటల్ సీన్ మారిపోయింది.

లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక జరుగుతోన్న తొలిమహానాడు

టిడిపిలో నాయకత్వ మార్పు నెమ్మదిగా జరుగుతున్న పరిస్థితి ఇప్పుడు నెలకొంది. ఒక్కో విభాగం నారా లోకేష్ టీమ్ చేతిలోకి వచ్చేస్తోంది. ఇప్పుడాయన ఏకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ స్థాయికి చేరుకున్నారు. అందుకే ఈసారి జరిగే మహానాడు సూపర్ సక్సెస్ కావాలని టిడిపి ప్లాన్ చేసింది. గతంలో జరిగిన కడప మహానాడులో ఏకంగా 5 లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈసారి ఆ రికార్డు బద్దలు కొట్టాలని భావించింది టిడిపి .అందుకే మహానాడును నెల్లూరుని వేదికగా ఎంచుకుంది. కీలక నేతలు అందరూ అక్కడే ఉండడంతో సభ సక్సెస్ చేయడం ఈజీ అలానే వారి మధ్య ఉన్న విభేదాలను తొలగించడమూ ఈజీ అని టిడిపి అధిష్టానం అనుకుంది. కానీ మోదీ పొదుపు పిలుపు కారణంగా మహానాడు నెల్లూరు నుంచి మంగళగిరికి షిఫ్ట్ కావడంతో ఆ ప్లాన్ వర్కౌట్ కాలేదు. మరి నెల్లూరులో సీనియర్ నేతల మధ్య నెలకొన్న వర్గ పోరును టిడిపి ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

స్త్రీ శక్తి థీమ్ తో మహానాడు

తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ మహానాడు నిర్వహణపై ఆ పార్టీ అగ్రనాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ఏడాది మే 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడు-2026 ను స్త్రీ శక్తి థీమ్‌తో చేపట్టాలని గురువారం జరిగిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు. ఇంధన పొదుపు కారణంగా ఆధునిక సాంకేతికతను జోడిస్తూ ఈ సమావేశాన్ని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ పద్ధతిలో నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం నుండి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న తెలుగుదేశం పార్టీ, ఈసారి మహానాడును పూర్తిగా మహిళా శక్తిని ప్రతిఫలించేలా నిర్వహించాలని నిర్ణయించింది. వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో భేటీలో సీఎం చంద్రబాబు టీడీపీ హయాంలో మహిళలకు కల్పించిన ఆస్తి హక్కు, రాజకీయ ప్రాతినిధ్యం , ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రధానంగా చర్చించాలని సూచించారు. మహానాడు వేదికపై జరిగే ప్రసంగాలు, ప్రదర్శనలు కూడా మహిళా సాధికారతను చాటిచెప్పేలా ఉండాలని ఆదేశించారు.ఈ మహానాడులో చర్చించి ఆమోదించడానికి మొత్తం 20 తీర్మానాలను పొలిట్ బ్యూరో ఖరారు చేసింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు సంబంధించి 4, అండమాన్ నికోబార్‌కు 1 తీర్మానం ఉండగా.. మరో 4 ఉమ్మడి తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఒక కీలక రాజకీయ తీర్మానం చేపట్టనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులు , ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ తీర్మానాలు ఉండనున్నాయి. ఇంధన పొదుపు , పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మన దేశం-మన బాధ్యత కార్యక్రమంపై మహానాడులో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పొలిట్ బ్యూరో సమావేశాన్ని వర్చువల్‌గా నిర్వహించడం ద్వారా తామే స్వయంగా పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే, గత ప్రభుత్వ అరాచకాలను, ప్రస్తుత ప్రభుత్వ పారదర్శకతను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నవతరం కార్యకర్తలకు ఎన్టీఆర్ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర తెలిసేలా ప్రత్యేక ప్రెజెంటేషన్లు ఇవ్వనున్నారు.

మహానాడును కేవలం వేదికకే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరేయాలని, అన్ని క్లస్టర్ల పరిధిలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మహానాడును ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

# గోల్డ్ మైన్ తవ్వకాలకు అంతా సిద్ధం

కర్నూలు మే 23, కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వచ్చే నెల 27న జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభిస్తారని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర తాజాగా జొన్నగిరిలో పర్యటించారు. టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జొన్నగిరితో పాటుగా అనంతపురం జిల్లా రామగిరిలోనూ గోల్డ్ మైన్స్ ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా బంగారు ఉత్పత్తిని ప్రారంభించేందుకు అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి.కర్నూలు జిల్లా జొన్నగిరి మండలంలో దేశంలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. జూన్ నెలలో జొన్నగిరి గోల్డ్ మైన్స్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించారు. అయితే కర్నూలు జిల్లాలోనే కాకుండా రాయలసీమలోని మరో జిల్లాలో ఉన్న గోల్డ్ మైన్స్ పైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అనంతపురం జిల్లా రామగిరిలో ఉన్న గోల్డ్ మైన్స్‌పైనా ఏపీ సర్కారు ఫోకస్ పెట్టింది. ఈ విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధిక రాబడి వచ్చిందన్నారు కొల్లు రవీంద్ర. జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ జొన్నగిరిలో బంగారు శుద్ధి, ఉత్పత్తికి సిద్ధమైందని.. ఇందుకోసం అత్యాధునిక టెక్నాలజీతో పనిచేసే యంత్రాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. జొన్నగిరిలో టన్ను మట్టి నుంచి ఒక గ్రాము బంగారం తీయవచ్చన్నారు. ప్రస్తుతం 300 మీటర్ల వరకూ తవ్వకాలు జరిగాయని.. భవిష్యత్తులో 2. కి.మీ లోతు వరకూ తవ్వకాలు జరపనున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలోని రామగిరిలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించామని కొల్లు రవీంద్ర వివరించారుమరోవైపు రామగిరి గోల్డ్ మైన్స్ సుమారు 20 ఏళ్ల కిందట మూసేశారు. వైసీపీ ప్రభుత్వంలో గనుల్లో తవ్వకాల కోసం సంస్థలను ఎంపిక చేసే ప్రయత్నాలు జరిగాయి.

అయితే ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి రామగిరితో పాటుగా, రొద్దం మండలంలోని బొక్కసంపల్లి, కదిరి మండలం జౌకుల ప్రాంతాల్లో గోల్డ్ ఫీల్డ్ బ్లాకులు ఉన్నాయి.

రామగిరి విషయానికి వస్తే భారత్ గోల్డ్ మైన్ అనే కంపెనీ 1984లో తవ్వకాలు జరిపింది. 2001లో ఆపేసింది. ఏటా 124 కిలోల బంగారం ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించినప్పటికీ.. వివిధ కారణాలతో ఆపేశారు.

అయితే బంగారానికి ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్.. దిగుమతులపై కాకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలనే ఆలోచనల మధ్య.. ఇప్పుడు మళ్లీ గోల్డ్ మైనింగ్ మీద ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిసింది.

# అనకాపల్లిపట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఒక వృద్ధురాలని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

అనకాపల్లిపట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఒక వృద్ధురాలని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఘటన స్థలంలోని మృతి చెందిన మహిళ చోడవరం చెందిన వారిగా గుర్తింపు రోడ్డు దాటుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలం చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు ఈ రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# తెరపై శ్యామల

విజయవాడ మే 23, శ్యామల పేరు కొన్ని నెలలుగా రాజకీయాల్లో ఎక్కువ, టాలీవుడ్ ఇండస్ట్రీలో తక్కువ వినబడుతోంది. ఈ మధ్య కాలంలో నటన వైపు కన్నెత్తి చూడలేదు. యాంకరింగ్, యాక్టింగ్ అనేది చేయలేదు. అటువంటి శ్యామల సినిమాలో ప్రత్యక్షం అయ్యారు. దాంతో మళ్ళీ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారా? అనే సందేహం కలుగుతోంది. ఇంతకీ, శ్యామల ఏ సినిమా చేశారు? ఆమెది రీ ఎంట్రీ అనుకోవాలా? అసలు విషయం ఏమిటి? అనేది చూస్తే...మే 22, 2026న 'రమణీ కళ్యాణం' విడుదలైంది. ఆ సినిమాలో హీరో సూర్య వశిష్ట స్నేహితుడిగా శ్రీనివాసరెడ్డి కనిపించారు. ఆయన భార్య పాత్రలో, ప్రేమ పెళ్లి చేసుకున్న మహిళగా శ్యామలకనిపించారు. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే... ఈ సినిమా ఇప్పటిది కాదు. మినిమమ్ మూడేళ్ళ క్రితం చేసిన సినిమా అని టాక్. విడుదల ఆలస్యం అయ్యింది. దాంతో శ్యామల తెరపై కనిపించింది. అంతే కానీ... ఆవిడ రీ ఎంట్రీ ఏమీ కాదు. విచిత్రం ఏమిటంటే... ట్రైలర్‌లో కూడా ఆవిడని చూపించలేదు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు శ్యామల. ఆ పార్టీలో ఆవిడ 2019లో చేరినా... ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి యాక్టివ్ అయ్యారు. అప్పటి నుంచి ఫిల్మ్ ఈవెంట్లలో తక్కువ... పొలిటికల్ ప్రెస్‌మీట్లలో ఎక్కువ కనిపించారు. ఇప్పుడు ఆ ప్రెస్ మీట్స్ కూడా పెట్టడం లేదు.వైసీపీ శ్యామలను పక్కన పెట్టిందని, అందువల్ల తాడేపల్లి కార్యాలయంలో ఆవిడ ప్రెస్ మీట్లు నిర్వహించడం లేదని రాజకీయ వర్గాల్లో వినబడుతోంది. అటువంటిది ఏమీ లేదని తాను వైసీపీలో ఉన్నానని శ్యామల సోషల్ మీడియా 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. అంతే కానీ వైసీపీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టలేదు. అందుకని, 'రమణీ కళ్యాణం'లో కనిపించిన తర్వాత మళ్ళీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారేమో అని కొందరికి సందేహం కలిగింది. అసలు మ్యాటర్ ఏమిటంటే... ఆ సినిమా శ్యామల గతంలో నటించినది. వైసీపీలోకి వెళ్లి గతంలో రాజకీయ విమర్శలు చేసిన పలువురు ఆర్టిస్టులు మళ్ళీ సినిమాల్లోకి కనిపించడానికి ఎక్కువ సమయం పట్టింది. నటుడు అలీ సైతం తనను ఐదేళ్లు వాడుకుని వదిలేశారన్నట్టు మాట్లాడారు.

కొంప ముంచిన హోమ్ మంత్రి ఆశ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఏ నేతకు ఎప్పుడు ప్రాధాన్యం లభిస్తుందో.. ఎప్పుడు లభించదో తెలియని పరిస్థితి. అధినేతకు తగ్గట్టు వ్యవహరించకపోతే ఆ పార్టీలో చాన్స్ ఉండదు. స్వయంగా నిర్ణయాలు తీసుకుని మాట్లాడుతామంటే కుదరదు. కచ్చితంగా స్క్రిప్ట్ ప్రకారం మాట్లాడాలి. లేకుంటే మాత్రం సైడ్ చేయడం ఖాయం. ఇప్పుడు యాంకర్ శ్యామల పరిస్థితి కూడా అదే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాయిస్ వినిపించి అనవసరంగా తన కెరీర్ ను ఇబ్బందుల్లో పెట్టుకున్నారు. దీంతో ఆమె పూర్తిస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతగా మారిపోయారు. హై కమాండ్ సైతం ఆమెను అధికార ప్రతినిధిగా నియమించి గౌరవించింది. ఇక శ్యామలకు తిరుగు ఉండదు అని అంతా భావించారు. కానీ ఇప్పుడు 10 నెలలు అవుతున్నా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఆమెను పార్టీ దాదాపు సైడ్ చేసినట్టే అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.మొన్నటి ఎన్నికల ప్రచారంలో తెగ హడావిడి చేశారు శ్యామల. నియోజకవర్గాలను చుట్టేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సెలబ్రిటీ హోదాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఆమెను గౌరవించారు. వివిధ జిల్లాల్లో శ్యామల పర్యటనలు కూడా చేశారు. అయితే ఇదంతా తన సొంత ఇమేజ్ అని ఆమె భావించారట. అందుకే వచ్చే ఎన్నికల్లో పోటీ.. తప్పకుండా గెలుపు.. హోం మంత్రి అవుతానంటూ ప్రకటనలు వంటివి ఆమె నుండి వచ్చాయట. ఈ విషయం హై కమాండ్ కు చేరడంతో ఆమెను పక్కన పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. గత పది నెలలుగా ఆమె కార్యాలయంలో అధికారికంగా ప్రెస్ మీట్ పెట్టిన దాఖలాలు లేవు. అయితే ఆమెను సైడ్ చేశారన్న కామెంట్స్ తో శ్యామల స్పందించారు. అటువంటిదేమీ లేదని తేల్చి చెప్పారు. ఇంత జరిగాక కూడా ఆమె పార్టీ కార్యాలయానికి వచ్చి మాట్లాడడం లేదు. ఇంకా డిజిటల్ ప్లాట్ ఫామ్ నుంచి మాట్లాడుతున్నారు.బుల్లితెరపై మెరుస్తూ వచ్చారు శ్యామల. యాంకర్ గానే కాకుండా తనకంటూ ఒక మంచి ఇమేజ్ సొంతం చేసుకున్నారు. అప్పుడప్పుడు సినిమాల్లో కూడా కనిపిస్తూ వచ్చారు. అయితే ఉన్నట్టుండి వైసిపి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. వైసిపి అధికారంలో ఉండడంతో అటువైపు మొగ్గు చూపారు. ఒకవైపు టిడిపి తో పాటు జనసేనకు సినీ పరిశ్రమతో మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో శ్యామలకు అవకాశాలు సన్నగిల్లాయి. అయినా ఆమె వైసీపీ అధికారంలో ఉండడంతో.. మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని భావించి చాలా దూకుడుగా వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. శ్యామలపై రాజకీయ ముద్ర పడడంతో కెరీర్ పరంగా ఇబ్బందులు వచ్చాయి. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆమెను అధికార ప్రతినిధిగా నియమించింది. కానీ ఆమె వ్యవహార శైలి జగన్మోహన్ రెడ్డికి నచ్చడం లేదని తెలుస్తోంది. అందుకే దూరం పెట్టినట్లు సమాచారం. మరి లోలోపల ఏం జరిగిందో వారికే తెలియాలి.

## గే (పోలో) యాప్ లో పరిచయం అనంతరం హత్య


### ఈ నెల 15న సూర్యాపేట జిల్లాలో గణపురం గ్రామంలో యువకుని హత్య
### వివరాలు వెల్లడించిన కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి
### యువకుని హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
### సాంకేతిక ఆధారాలతో నేరస్తులను పట్టుకున్న పోలీసులు బృందం

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరంలో సంచలనం సృష్టించిన యువకుడి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ నెల 15వ తేదీన కోదాడ రూరల్ పరిధిలోని గణపవరం గ్రామ శివారులో యువకుడు బలుగురి గణేష్ హత్యకు గురైన విషయం తెలిసిందే. కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు క్లూస్ టీమ్, ప్రత్యేక బృందాల సహాయంతో సాంకేతిక ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన పగిల్ల ఉదయ్ కిరణ్ను అదుపులోకి తీసుకుని విచారించగా హత్యకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వ్యక్తిగత ఫోటోల విషయంలో ఏర్పడిన విభేదాల కారణంగా ప్రధాన నిందితుడు బర్రెంకుల సోమేష్ తన స్నేహితుడి సహాయంతో మృతుడిని నిర్మానుష్య ప్రాంతానికి పిలిపించి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో సహకరించిన మరో ఇద్దరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటన స్థలం నుంచి రక్తపు మరకల రాయి, కత్తి, మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సోమేష్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు..

## తమిళనాడు, కేరళలో ఏఐ మంత్రులు..
### అప్ డేట్ కేబినెట్స్

బెంగళూరు, మే 22, కేరళ , తమిళనాడు ప్రభుత్వాలు సాంకేతిక రంగంలో మరో విప్లవాత్మక అడుగు వేశాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేసి మంత్రులను నియమించారుకేరళ, తమిళనాడుల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. కేరళ సీఎం సతీశన్, తమిళనాడు సీఎం విజయ్ సాంకేతికత వేగంగా మారుతున్న తరుణంలో, కేవలం ఐటీ శాఖకు పరిమితం కాకుండా ఏఐ కోసం ప్రత్యేక పోర్ట్‌ఫోలియోను కేటాయించడం ద్వారా తమ దూరదృష్టిని చాటుకున్నారు. తమిళనాడు మంత్రివర్గ విస్తరమలో వేళచ్చేరి నియోజకవర్గ ప్రతినిధి కుమార్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం ద్వారా యువతకు ,టెక్నాలజీకి పెద్దపీట వేసినట్లయింది. భవిష్యత్తులో ఉద్యోగాల సృష్టి, డేటా సెంటర్లు , స్మార్ట్ గవర్నెన్స్‌లో ఈ శాఖ కీలక పాత్ర పోషించనుంది.కొత్తగా నియమితులైన ఏఐ మంత్రుల ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. తమిళనాడు ఏఐ మంత్రి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా చేరవేయడానికి ఏఐ టూల్స్‌ను ఉపయోగించడం, భాషా అడ్డంకులను తొలగించడానికి తమిళ భాషా ఏఐ మోడల్స్ ను అభివృద్ధి చేయడం ఈ శాఖ ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో వినూత్న మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది కేవలం సాంకేతిక శాఖ మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించే ఇంజిన్‌గా మారబోతోంది.ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజాలు ఏఐ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. తమిళనాడును ఏఐ హబ్‌గా మార్చడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించడం మంత్రి కుమార్ ప్రాథమిక బాధ్యత. ఇప్పటికే చెన్నై ఐటీ రంగానికి నిలయంగా ఉంది, ఇప్పుడు ప్రత్యేక ఏఐ శాఖ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు ఇవ్వడం, ఏఐ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడం ద్వారా లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కొత్త అవకాశాలు దక్కే అవకాశం ఉంది. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతారనే ఆందోళనల మధ్య, ఈ మంత్రిత్వ శాఖ మానవ వనరులను రీ-స్కిల్లింగ్ చేయడంపై దృష్టి సారించనుంది. కాలేజీ స్థాయి నుంచే విద్యార్థులకు ఏఐ లో శిక్షణ ఇవ్వడం, నిరుద్యోగులను ఏఐ నిపుణులుగా మార్చడం వంటి కీలక నిర్ణయాలు ఈ శాఖ పరిధిలోకి వస్తాయి. మంత్రి కుమార్ తన బాధ్యతలను ఎలా నిర్వహిస్తారు? ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను తమిళనాడుకు ఎలా అన్వయిస్తారు? అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. కేరళ ఇప్పటికే ఏఐ కాన్క్లేవ్‌లు నిర్వహిస్తూ ఈ రంగంలో ముందుండాలని చూస్తోంది. ఇప్పుడు తమిళనాడు కూడా పోటీలోకి రావడంతో దక్షిణాది రాష్ట్రాలు టెక్నాలజీ పరంగా దేశానికే దిక్సూచిగా మారుతున్నాయి. ఏఐ శాఖ ద్వారా పారదర్శకమైన పాలనను అందిస్తూనే, ప్రైవేట్ భాగస్వామ్యంతో సరికొత్త ప్రాజెక్టులకు కుమార్ శ్రీకారం చుట్టబోతున్నారు.

## కొడుకుతో సహ అర్చకుడు ఆత్మహత్య



జనగామ జిల్లాలో విషాదం నెలకొంది.భార్య మరణం తట్టుకోలేక మానసిక ఎదుగుదల లేని కొడుకుతో కలిసి అర్చకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. తాను పూజలు చేసే ఆలయంలోని కోనేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం బండలగూడెం గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గత 20 ఏళ్లుగా పూజారిగా పని చేస్తూ, వరయూరు లక్ష్మీనరసింహ చార్యులు(54) అనే అర్చకుడు, మానసిక ఎదుడుగల లేని కొడుకు పవనకుమారాచార్యులు(25)తో కలిసి ఉంటున్నాడు.

గత నెల 16వ తేదీన తన భార్య శ్రీదేవి మరణించిన రోజు నుండి తీవ్ర ఆందోళనలో ఉండేవాడని, ఏనాటికైనా తన కొడుకుతో కలిసి ఆలయ కోనేరులో దూకి చనిపోతామని చెప్పేవాడని స్థానికులు తెలిపారు.రెండు రోజుల క్రితం కొడుకుతో కలిసి ఆలయ కోనేరులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం సాయంత్రం మృతదేహాలు కోనేరులో తేలాయి. పోలీసులు స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు చింతలపాటి మధు దారుణ హత్య



సూర్యాపేట బీఆర్ఎస్ నేత చింతలపాటి మధును దుండగులు దారుణంగా హతమార్చారు. మూడు ముక్కలుగా నరికి గోనె సంచిలో కుక్కి ఎస్సారెస్పీ కాలువలో పడేసారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యార్కారం గ్రామంలో ఘటన జరిగింది. ఓ హత్య కేసులో సాక్షిగా ఉన్నందుకు కాంగ్రెస్ నేతలు దారుణంగా హత్య చేసారని మృతుడి కుటుంబికులు ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకుడిని ఓటెద్దు వెంకన్నను దారుణంగా హతమార్చిన కేసులో సాక్షిగా చింతలపాటి మధు వున్నాడు. కేసు విచారణ తుది దశకు చేరుకోగా, మధు సాక్ష్యం చెప్తే తమకు యావజ్జీవ శిక్ష తప్పదని భావించి మధును మిద్దె కిరణ్, మారేపల్లి సతీష్, కుంటిగోర్ల శ్రీను, కట్టబోయిన మల్లయ్య అనే వాళ్లు హతమార్చారని ఆరోరపించారు.

యార్కారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.

## మంత్రులకు జెన్ జీ ప్లానింగ్

న్యూఢిల్లీ, మే 22, కాక్రోచ్ జనతా పార్టీ, వారం రోజులుగా బాగా ట్రెండ్ అవుతున్న అంశం. ముఖ్యంగా జెన్‌జీ ఈ ఉద్యమాన్ని భుజానకెత్తుకుంది. ప్రభుత్వాలను, వ్యవస్థలను ప్రశ్నించింది. అయితే దీని ప్రభావమో ఏంటో కానీ ప్రధానమంత్రి కూడా జన్‌జీ మంత్రివర్గం రాబోతోందని సంకేతాలు ఇచ్చారు. నేటి తరంతో మమేకం కావాలని మంత్రులకు సూచించారు. సోషల్ మీడియా ద్వారా వారి ఆలోచనలు పసిగట్టాలని క్లాస్ తీసుకున్నారు. రీల్స్‌లో చాలా విషయాలు అర్థమవుతాయని, ఎంతమందికి వాటి గురించి తెలుసని ప్రశ్నించారు. రాజకీయం అం? ఒకప్పుడు సభలు, సమావేశాలు, గోడపై రాతలు. కానీ ఇప్పుడు కాలం మారింది. ఓటరు నాడి రీల్స్ రూపంలో, సోషల్ మీడియా పోస్టుల రూపంలో బహిర్గతం అవుతోంది. ఇదే విషయాన్ని ప్రధానమంత్రి మోదీ తన మంత్రివర్గ సహచరులకు అత్యంత స్పష్టంగా, కాస్త ఘాటుగా వివరించారు. మోదీ కేవలం పాలన గురించి మాత్రమే కాకుండా, మంత్రుల పనితీరు, ముఖ్యంగా జెన్‌జీ యువతతో వారు ఎంత వరకు మమేకమవుతున్నారనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం ప్రారంభం కావడమే ఒక ఆసక్తికరమైన ప్రశ్నతో. మీలో ఎంత మంది ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్నారు అని ప్రధఆని అడిగినప్పుడు చాలా మంది మంత్రులు ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత మోదీ నుంచి ప్రశ్నలు వచ్చాయి. రీల్స్ గురించి మీలో ఎంతమందికి తెలుసు, ప్రభుత్వ కార్యక్రమాలు లేదా పార్టీ కార్యక్రమాలు గురించి ఎప్పుడైనా రీల్స్‌లో ప్రచారం చేశారా, కనీసం మీ గురించి మీరు సోషల్ మీడియాలో చెప్పుకున్నారా, దేశంలో యువత ఏ విధంగా ఆలోచిస్తుందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారా అని క్వశ్చన్ చేయడంతో అంతా ఆశ్చర్యపోయారు. ఈ ప్రశ్నల వెనుక మోదీకి ఒక బలమైన వ్యూహం ఉంది. నేటి తరం యువత వార్తా పత్రికలు, చదవడం లేదు.టీవీ చూడటం లేదు. వారంతా నిరంతరం సోషల్ మీడియాలోనే గడుపుతున్నారని మోదీ అభిప్రాయం. యువతను ఆకర్షించాలంటే ప్రభుత్వం వారి భాషలో వారు ఉండే వేదికలపైకి వెళ్లాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

జెన్‌జీ వ్యతిరేకం కాదు

యువతకు, ముఖ్యంగా 18-30 ఏళ్ల మధ్య ఉన్న వారికి బీజేపీ అంటే వ్యతిరేకత ఉందన్న వాదనను మోదీ తోసిపుచ్చారు. పశ్చిమ బెంగాల్ ను ఉదాహరణగా చూపించారు. బెంగాల్ యువత పార్టీకి అండగా నిలబడిందని, వారిని సరైన పద్ధతిలో చేరుకోగలిగితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని మోదీ సూచించారు. యువత ఆలోచనలకు తగినట్టుగా మంత్రులు తమ పనితీరు మార్చుకోవాలని లేకపోతే వారిని మార్చాల్సి ఉంటుందని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

### రాబోయేది
### జెన్‌జీ కేబినెట్

ఈ సమావేశం తర్వాత కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులు ఉంటాయనే ప్రచారం మొదలైంది. పని తీరు ఆధారంగా కొందరికి పదోన్నతులు, మరికొందరికి ఉద్వాసన తప్పకపోవచ్చని సమాచారం. ఈసారి కేబినెట్ విస్తరణలో జేడీయూ, టీడీపీ వంటి మిత్ర పక్షాలకు అదనపు శాఖలు కేటాయించే ఛాన్స్ ఉంది. ఇంధనం, వ్యవసాయం, పౌర విమానయానం, షిప్పింగ్, మౌలిక సదుపాయాల వంటి కీలక శాఖలపై మోదీ ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, పంజాబ్,ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత పెరగవచ్చు

## మేడ్చల్, మల్కాజ్గిరి డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ అరెస్ట్

హైదరాబాద్ మేడ్చల్, మల్కాజ్గిరి డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసారు. సోదాల అనంతరం, వంశీ మోహన్ను రిమాండ్కు తరలించారు. ఏసీబీ తనిఖీల్లో రూ.100 కోట్లకు పైగా అక్రమాస్తులు గుర్తించారు. వంశీ మోహన్ మామ 10 ప్లాట్లను గిఫ్ట్ డీడ్గా తీసుకున్నట్లు ఆరోపణ వచ్చాయి. 19 ఇళ్ల స్థలాలు, ఇబ్రహీంపట్నంలో 2 ఎకరాల ఫామ్హౌస్.. వనస్థలిపురంలో విలాసవంతమైన ఇల్లు, మణికొండ, మజీద్బండలో లగ్జరీ ప్లాట్లు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల్లో రూ.20 లక్షలు గుర్తింపు.. రూ.2.10 లక్షల నగదు, 122 గ్రాముల బంగారం, 2 కార్లు సీజ్ చేసారు.

# బీజేపీ ఇంకో 20 ఏళ్లు...

న్యూఢిల్లీ, మే 22, ఇటీవల తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. అన్ని సంస్థలు డీఎంకే గెలుస్తుందని ముందస్తు ఫలితాలలో చెప్పేశాయి. కానీ ఒక్క యాక్సిస్ మై ఇండియా మాత్రం టీవీకే గెలుస్తుందని చెప్పింది. అంతే కాదు, తమిళనాడు ఓటర్లు విజయ్ ని ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారని ఆ సంస్థ వ్యాఖ్యానించింది. పైగా డీఎంకే అధినేత స్టాలిన్ ఓడిపోతారని చెప్పారు. దీంతో యావత్ దేశం మొత్తం సంచలనంగా చూసింది. అంతకు మించి ఆశ్చర్యపోయింది.యాక్సిస్ మై ఇండియా సీఈవో ప్రదీప్ గుప్తా ఈసారి అంతకుమించిన సంచలన విషయాన్ని బయటపెట్టారు. 'పరిపాలన బాగున్నంత కాలం ప్రజలు పార్టీకి ఓటేస్తారు. అధికారాన్ని కట్టబెడతారు. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు. కాంగ్రెస్ దేశరాజకీయాలను చాలా సంవత్సరాల పాటు ఏలింది. 1977 వరకు కాంగ్రెస్ ప్రస్థానం అద్భుతంగా సాగింది. ఇప్పుడు ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉందో చూస్తున్నాం కదా' అంటూ ప్రదీప్ వ్యాఖ్యానించారు.ఒక రాజకీయ తరం 20 ఏళ్ల వరకు ఉంటుంది. ఆ చక్రం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. 2014లో భారతీయ జనతా పార్టీ 1.0 మొదలైంది. 2.0 పూర్తయింది. ఇప్పుడు 3.0 నడుస్తోంది. గవర్నెన్స్ బాగున్నంత వరకు ఏమీ కాదు. ఒకవేళ తేడా కొడితే ఇబ్బంది ఎదురవుతుంది. బీజేపీకి ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందో లేదో చెప్పలేం. కానీ బీజేపీ రాజకీయ పరాక్రమం ఇంకా 20 ఏళ్లు ఉండే అవకాశం ఉంది. ఇప్పటికైతే ప్రజల్లో ఎన్డీఏ మీద భారీ అంచనాలు ఉన్నాయి.

వచ్చేరోజుల్లో ఎన్డీఏ గొప్పగా పరిపాలించాలని' ప్రదీప్ అభిప్రాయపడ్డారు.ప్రదీప్ మాట్లాడిన మాటలను బీజేపీ స్వాగతిస్తోంది. ఆయన దేశవ్యాప్తంగా ఉన్నవాస్తవ పరిస్థితిని బయటపెట్టారని బీజేపీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. దేశం ఇప్పటికే ఎమర్జెన్సీలో ఉందని, మరో 20 ఏళ్లు అంటే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రదీప్ బీజేపీకి అనుకూలంగా మాట్లాడి ఏం చెప్పదలుచుకున్నారో తెలుస్తోందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు

# ఎండల మంట అంతా యూపీలోనే

లక్నో, మే 22, (న్యూస్ పల్స్)సరిగ్గా మూడు రోజులక్రితం ఉత్తర ప్రదేశ్ లో 46కు మించిన డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రస్తుత సీజన్ లో ఇదే హైయెస్ట్ రికార్డు అనుకుంటే.. ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో టెంపరేచర్ రికార్డు అవుతోంది. భయటికి వెళ్లాలంటేనే భయం కలుగుతోంది. ఒకవేళ బయటికి వెళ్తే క్షేమంగా ఇంటికి వస్తామా అనే ఆందోళన కలుగుతోంది. ఎందుకంటే ఎండలు ఆ స్థాయిలో ఉన్నాయి మరి. ఎండలు ఇలా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నరకం చూస్తున్నారు. డీ హైడ్రేషన్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కొన్ని సందర్భాలలో తీవ్రమైన అనారోగ్యానికి కూడా గురవుతున్నారు. దేశవ్యాప్తంగా సగటున 40 డిగ్రీలకు మించిన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. అంతేకాదు వడగాలులు కూడా తీవ్రంగా వీచాయి. వడదెబ్బ మరణాలు కూడా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా టాప్ హీట్ నగరాలు కూడా మనదగ్గర నమోదయ్యాయంటే ఎండ తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వడగాలుల వల్ల శుక్రవారం మధ్యాహ్నం వరకే 40 డిగ్రీలకు మించి టెంపరేచర్ రికార్డయింది.ఒడిశాలోని బాలన్ గిర్ ప్రాంతంలో ఏకంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ట్రాకర్ ఈ విషయాన్ని బయట పెట్టింది. చంద్రాపూర్(మహారాష్ట్ర), ప్రయాగ్ రాజ్(ఉత్తరప్రదేశ్), ఛత్తీస్ గఢ్, బిహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పలు ప్రాంతాలలో రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదయింది. టాప్ 50 నగరాలలో సగం ఉత్తర ప్రదేశ్ లోనే ఉన్నాయి. ఇప్పటికే వాయవ్య, మధ్యభారత్ ప్రాంతంలో వడగాలులు చుక్కలు చూపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్ లను వాతావరణ శాఖ జారీ చేసింది. మధ్యాహ్నంవరకు వాతావరణ శాఖ విడుదల చేసిన వరల్డ్ హాట్50 నగరాలలో అన్ని కూడా మనదేశంలోనే ఉన్నాయి. వేడి మాత్రమే కాదు, వడగాలుల తీవ్రత మనదగ్గర అధికంగా ఉంది. వాతావరణంలో మార్పులు, కాలుష్యం, పారిశ్రామికకరణ, చెట్లను నరకడం వంటి పరిణామాలు ఎండ వేడిమి పెరగడానికి దోహదం చేస్తున్నాయని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు

# ఎవరికి ఎర్త్..ఎవరికి బెర్త్..
# రేసులో ఈటెల, ధర్మపురి



హైదరాబాద్, మే 23, తెలంగాణలో బీజేపీ బలపడుతున్న తరుణంలో, కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ రాజకీయ వర్గాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో మోదీ 3.0 సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో, తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ, సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేసే దిశగా కొత్త నిర్ణయాలు తీసుకోబోతోంది. ఇప్పటికే రాష్ట్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కు కేబినెట్ ర్యాంకు ఇస్తారనే టాక్ ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తోంది. ఆయనకు ఉన్న మాస్ ఇమేజ్, పార్టీ కేడర్‌లో ఉన్న పట్టును దృష్టిలో ఉంచుకుని ఆయన పోర్ట్‌ఫోలియోను పెంచే అవకాశం ఉంది. వాస్తవానికి ఆయన కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసుతో ఆయనను అసలు మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ లాంటి పార్టీలు డిమాండ్ చేస్తున్నారు. కానీ మోదీ భిన్నంగా ఆలోచించే అవకాశం ఉంది. తెలంగాణ రాజకీయాల్లో బలమైన నేతగా ఉన్న ఈటల రాజేందర్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారనే గాసిప్స్ బలంగా వినిపిస్తున్నాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనను కేంద్రంలోకి తీసుకోవడం ద్వారా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు గండి కొట్టవచ్చని బీజేపీ యోచిస్తోంది. ఆయనకు కేబినెట్ లేదా స్వతంత్ర హోదా కలిగిన రాష్ట్ర మంత్రి పదవి దక్కవచ్చని ప్రచారం. మహిళా కోటాలో, దక్షిణ తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే నేతగా డి.కె. అరుణ పేరు పరిశీలనలో ఉంది. జాతీయ స్థాయిలో పార్టీ ఉపాధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం ఆమెకు కలిసి వచ్చే అంశం. ఉత్తర తెలంగాణ నుంచి బలమైన వాయిస్ వినిపించే అరవింద్‌ను కూడా ఏదైనా కీలక బాధ్యతల్లోకి తీసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం బొగ్గు మరియు గనుల శాఖ మంత్రిగా ఉన్న జి. కిషన్ రెడ్డికి బాధ్యతల మార్పు ఉంటుందా అనే చర్చ కూడా నడుస్తోంది. ఆయనను పూర్తిగా పార్టీ సంస్థాగత పనులకు పరిమితం చేస్తారా లేదా ఇంకా కీలకమైన శాఖను అప్పగిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో బీజేపీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నందున, ఆయన అనుభవాన్ని ఎక్కడ వినియోగిస్తారనేది ప్రధాని నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.తెలంగాణలో 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా మోదీ తన టీమ్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. కేబినెట్ లో చోటు కల్పించడం ద్వారా ఆయా ప్రాంతాల్లో బీజేపీ బలాన్ని పెంచుకోవాలన్నది వ్యూహం. ఒకవేళ కేబినెట్ విస్తరణ జరిగితే తెలంగాణ నుంచి కనీసం ముగ్గురు లేదా నలుగురికి అవకాశం దక్కవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి మరోసారి కేంద్ర కేబినెట్‌ను పునర్ వ్యవస్థీకరించే అవకాశం లేదు. అందుకే వచ్చే ఎన్నికలకు ఇప్పుడే పూర్తి స్థాయిలో మంత్రివర్గ సమీకరణాలనులెక్కలోకి తీసుకోనున్నారు.

## సీఎం రేవంత్ పర్యటనలో గందరగోళం
## 15 నిమిషాలు చాపర్లోనే వేచి ఉన్న సీఎం, మంత్రులు

యాదాద్రి భువనగిరి శనివారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటనలో గందరగోళం ఏర్పడింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం తరువాత సీఎం, మంత్రులు నేరుగా వేద పాఠశాల శంకుస్థాపన ప్రాంగణం పెద్ద గుట్టకు చేరుకున్నారు. సీఎం చాపర్ ల్యాండ్ అయ్యాక కూడా జిల్లా యంత్రాంగం అధికారులు రిసీవ్ చేసుకోడానికి రాలేదు. సీఎం, మంత్రుల పర్యటనలో స్థానిక కలెక్టరేట్, పోలీస్ యంత్రాంగం ఇంతటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై సచివాలయ వర్గాలు సీరియస్ అయ్యాయి.

# నిన్న రెరా చైర్మన్ సత్యనారాయణ.. నేటి విద్యా కమిషన్ చైర్మన్ మురళి..

## ఎందుకు రాజీనామాలు చేశారు.. ఏం జరుగుతోంది..

హైదరాబాద్, మే 23, సాధారణంగా ప్రభుత్వంలో అధికారులు రాజీనామా చేయడం అరుదుగా జరుగుతూ ఉంటుంది. రాజీనామా కోణాన్ని మీడియా లోతుగా అధ్యయనం చేస్తూ ఉంటుంది. అసలు విషయాన్ని బయటపడుతూ ఉంటుంది. ఒకవేళ వ్యక్తిగత ఆరోగ్యం బాగా లేకపోతే లేదా ప్రభుత్వంతో ఇబ్బందులు ఎదురైతే అధికారులు రాజీనామా చేస్తారు. ఒక స్థాయి అధికారులకు ప్రభుత్వంలో అండదండలు బాగా ఉంటాయి. ముఖ్యమంత్రి స్థాయిలో పరిచయాలు ఉంటాయి కాబట్టి జీతభత్యాలు కూడా అంతకుమించి అనే స్థాయిలో ఉంటాయి. మంచి హోదా కూడా ఉంటుంది కాబట్టి అధికార దర్పాన్ని కూడా బ్రహ్మాండంగా అనుభవించవచ్చు. ఇన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ రాజీనామా చేశారంటే కచ్చితంగా అనుమానించాల్సిందే. పైగా సర్వీస్ కూడా ఉన్నప్పుడు ఇటువంటి రాజీనామా వ్యవహారాలను సాధారణంగా చూడకూడదు.భారత రాష్ట్రపతి అధికారంలో ఉన్నప్పుడు ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. అప్పట్లో ఈ విషయం ఒక సంచలనం. ఆ తర్వాత ఆయన ఏపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు విద్యా కమిషన్ చైర్మన్గా పని చేశారు. అక్కడ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పాఠశాలలను అభివృద్ధి చేసి.. సరికొత్త సౌకర్యాలు కల్పించారు. డ్రాప్ అవుట్లు తగ్గేలా చూశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేశారు.. తద్వారా ఏపీ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాలు పెరిగాయి. విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించారు. అది నచ్చి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మురళికి విద్యా కమిషన్ చైర్మన్గా పదవి కల్పించారు. ఇది క్యాబినెట్ ర్యాంకు హోదా పదవి.ఇటీవల తెలంగాణ విద్యా విధానంలో చేపట్టాల్సిన మార్పుల గురించి మురళి ప్రభుత్వానికి ఒక నివేదిక అందించారు. అందులో ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువగా ఉన్నాయని.. వాటిని పెంచాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పదవ తరగతి, ఇంటర్ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని.. అవసరమైతే పదో తరగతి విద్యను కాస్త ప్లస్ 2 గా మార్చి.. తమిళనాడు, కేరళ స్థాయిలో విద్యా విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మురళి సమర్పించిన నివేదిక తెలంగాణ రాజకీయాలలో కలకలం సృష్టించింది. ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి మురళి నివేదికను నెగిటివ్గా ప్రచారం చేయడం మొదలుపెట్టింది.. ఈ నివేదిక పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కాస్త ఆగ్రహంగా ఉన్నట్టు తెలిసింది. మురళి నివేదిక వల్ల ప్రభుత్వ టీచర్లలో ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావన కలిగిందని సమాచారం. అప్పటినుంచి మురళి, ప్రభుత్వం మధ్య విభేదాలు ఏర్పడ్డాయని ప్రచారం జరిగింది.కొంతకాలంగా మురళి కూడా తన మీద వస్తున్న విమర్శల పట్ల నిరాశ లో ఉన్నారని తెలుస్తోంది. అందువల్లే ఆయన తన పదవికి శుక్రవారం రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. రాజీనామా లేఖను ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆయన పంపించారు.. మురళి కంటే ముందు రెరా చైర్మన్ సత్యనారాయణ కూడా తన పదవికి రాజీనామా చేశారు.. వాస్తవానికి రెరా అనేది అత్యంత డిమాండ్ ఉన్న విభాగం. ఒక రకంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి గుండెకాయ లాంటిది. ఈ పదవిలో సత్యనారాయణ ను రేవంత్ రెడ్డి ఏరికోరి నియమించారు. తనమీద ఎన్ని రకాల ఒత్తిళు వచ్చినప్పటికీ రేవంత్ రెడ్డి ఏమాత్రం తగ్గకుండా సత్యనారాయణ ను నియమించారు. కొంతకాలం పాటు ఆయన కూడా సక్రమంగానే పనిచేశారు. అయితే ఇటీవల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మీద గులాబీ పార్టీ నెగటివ్ ప్రచారం చేయడం మొదలుపెట్టింది. సత్యనారాయణ మీద కూడా లేనిపోని ఆరోపణలు చేసింది.

రాష్ట్ర విద్యా బడ్జెట్‌ను ప్రస్తుతమున్న స్థాయి నుంచి 18 శాతానికి పెంచాలని కమిషన్ సిఫార్సు చేసింది. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,000 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా మార్చి, వాటిలో ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ల్యాబ్‌లు, లైబ్రరీలు, స్పోర్ట్స్ సౌకర్యాలు , బస్సు కనెక్టివిటీ కల్పించాలని ప్రతిపాదించింది. విద్యార్థుల ఒత్తిడిని తగ్గించేందుకు 11వ తరగతి అంటే ఇంటర్ ప్రథమ సంవత్సరం బోర్డు పరీక్షలను రద్దు చేయాలని కీలక సూచన చేసింది.టీచర్ల విషయంలో కమిషన్ చాలా కఠినమైన సంస్కరణలను ప్రతిపాదించింది. ఇకపై ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ ప్రమోషన్లు ఉండకూడదని, ప్రతి ఐదేళ్లకోసారి వారి పనితీరును సమీక్షించాలని పేర్కొంది. ఒకవేళ పనితీరు బాగోలేకపోతే, మెరుగుపరుచుకోవడానికి రెండేళ్ల సమయం ఇచ్చి, అప్పటికీ మార్పు రాకపోతే వారిని సర్వీస్ నుంచి తొలగించాలని సిఫార్సు చేసింది. అయితే, ఈ నిబంధనలు కేవలం భవిష్యత్తులో నియమితులయ్యే కొత్త టీచర్లకే వర్తిస్తాయని స్పష్టం చేసింది.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 80 శాతానికి పైగా బోధనా పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, 86 శాతం కాలేజీలకు ఎన్ఏఏసీ గ్రేడింగ్ లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను అదుపు చేసేందుకు ఒక స్టాట్యూటరీ ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు మరియు హాస్టళ్ల పర్యవేక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని నివేదికలో పేర్కొంది. రాజీనామా లేఖలో ఆకునూరి మురళి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను పూర్తి చేశాను, అందుకే తప్పుకుంటున్నాను అని ప్రకటించినప్పటికీ, ఈ విప్లవాత్మక సిఫార్సులను అమలు చేసే విషయంలో ప్రభుత్వ వైఖరిపై ఆయనకు ఏవైనా అసంతృప్తి ఉందా అనే చర్చ ప్రస్తుతం విద్యా వర్గాల్లో సాగుతోంది. పైగా ప్రభుత్వ పెద్దల నుంచి అతడికి సహకారం అందకపోవడంతో.. కొన్ని వ్యవహారాలలో ఆయనను కలగజేసుకో కూడదని చెప్పడంతో.. తట్టుకోలేక తన పదవికి రాజీనామా చేశారు. సత్యనారాయణ రాజీనామాను మర్చిపోకముందే.. ఆకునూరి మురళి రాజీనామా చేయడం.. సంచలనం కలిగిస్తోంది. మరి దీనిపై తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా వివరణ ఇస్తుంది.. అనేది చూడాల్సి ఉంది.

# కమర్షియల్ రియల్ ఎస్టేట్లో కింగ్

హైదరాబాద్, మే 23, ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతున్నాయి. ఉన్న ఉద్యోగులను సైతం తొలగిస్తున్నాయి. సాధ్యమైనంతవరకు మెరుగైన టెక్నాలజీతో.. తక్కువ మ్యాన్ పవర్ తో పనులు చేయించుకుంటున్నాయి. దీంతో కంపెనీల పెట్టుబడులు చాలా వరకు తగ్గిపోయాయి. కార్పొరేట్ ఆఫీస్ లీజు కూడా నేల చూపులు చూస్తోంది. ఇలాంటి సమయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది హైదరాబాద్.కమర్షియల్ రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ కింగ్ లాగా దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో కార్యాలయాల స్థలాల లీజింగ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా లక్ష నుంచి పదిలక్షల విస్తీర్ణం వరకు విస్తీర్ణం ఉన్న కార్యాలయాలలో ఆయా సంస్థలు తమ పనులు మొదలుపెడుతున్నాయి. భారీ ధరకు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ప్రస్తుత ఏడాది తొలి త్రైమాసికంలో హైదరాబాద్ నగరంలో 69% అభివృద్ధి నమోదయింది. గతంలో ఇది 40 శాతం వరకు ఉండేది. గత ఏడాది ఇదే సమయానికి 26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి లీజింగ్ జరిగింది.ఈ సంవత్సరం ఈ సమయానికి 44 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి అది పెరిగింది. అదే కాదు గడిచిన మూడు నెలల్లో ఏకంగా 59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయాల లావాదేవీలు జరిగాయి. ఇందులో భారీ కార్యాలయాల స్థలాల వాటా 75% గా ఉంది. ఇందులో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న కార్యాలయాల వాటా 8 శాతం ఉంది. ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కంపెనీలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. మిడిల్ రేంజ్ లో కార్యాలయాల స్థలాలు 50వేల నుంచి లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశాయి. వీటి వాటా ఏకంగా 17 శాతం ఉంది. ఇక 10 లక్షల చదరపు అడుగుల లీజింగ్ భాగంలో కూడా ఒప్పందం కుదిరింది. దీని వాటా కూడా రెండు నుంచి మూడు శాతం వరకు ఉండే అవకాశం ఉంది.ఇటీవల ఉబర్ కంపెనీ గ్లోబల్ క్యాబబులిటీ సెంటర్ విస్తరణ కోసం హైదరాబాద్ ఐటి కారిడార్ పరిధిలోని మీనాక్షి ఎకో పార్కులో ఏకంగా 9.1 లక్షల చదరపు అడుగుల కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. జనవరిలో వీరుని లీజుకు తీసుకుంది. దాదాపు మొత్తం 10 అంతస్తులో ఈ సంస్థ కార్యాలయాన్ని నిర్వహిస్తోంది. ప్రతి నెల దీనికి 5.86 కోట్ల అద్దె చెల్లిస్తోంది. చదరపు అడుగుకు 65 రూపాయల అద్దె చెల్లిస్తున్నట్టు సమాచారం. ప్రతి మూడు సంవత్సరాలకు 15% పెరుగుతుంది. పది సంవత్సరాలపాటు లీజు ఒప్పందం ఉంటుంది. మొత్తంగా 10 సంవత్సరాల వరకు చెల్లించే ఏకంగా 839 కోట్ల వరకు ఉంటుంది..హైదరాబాద్ నగరంలో ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద లీజింగ్ ఒప్పందంలో ఇది ఒకటి. హైదరాబాద్ నగరంలో స్థలాలు విస్తీర్ణంగా ఉండడం.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు సాగించే అవకాశం ఉండడం.. ఐటీ రంగం.. ఫార్మా రంగం అద్భుతంగా ఉండడంతో ఫైనాన్స్.. మొబిలిటీ వంటి రంగాలలో దిగ్గజాలుగా ఉన్న సంస్థలు హైదరాబాద్ నగరం వైపు దృష్టిసారిస్తున్నాయి. బెంగళూరు, ముంబై, చెన్నై వంటి నగరాలతో పోలిస్తే హైదరాబాదులో అద్దె తక్కువగా ఉంది. అందువల్లే కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయి.

## అడ్వకేటు పై హత్యాయత్నం

హైదరాబాద్ నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసబ్ ట్యాంక్లో అడ్వకేట్ మొహినుద్దీన్ హత్యా ప్రయత్నం స్థానికంగా కలకలం రేపింది. తన కారు వద్దకు వెళ్లి డోర్ తీస్తుండగా వెనుక నుంచి ఓ మరో కారులో దుండగులు వేగంగా వచ్చి మొహినుద్దీన్ ఢీకొట్టి పారిపోయారు. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని హాస్పిటల్కు తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# నలగండ్లలో ఆకాశాన్ని తాకుతున్న భూముల ధరలు

హైదరాబాద్, మే 23, నలగండ్ల రియల్ ఎస్టేట్ రంగం మధ్య తరగతి అంచానాలు దాటి ఆకాశాన్ని తాకుతోంది. అమ్మకాలు లేక పోయినా ధరలు దిగనంటున్నాయి. ప్రధాన రహదారికి ఆనుకున్న స్థలాలకు డిమాండ్ పీక్స్ కు చేరుకుంది. ఓవైపు గచ్చిబౌలి, మరోవైపు బీహెచ్ఈఎల్, లింగంపల్లి మధ్యలో రియల్ వెలుగులతో ఎగసిపడుతున్న ప్రాంతం నలగండ్ల. ఓ పదేళ్ల క్రితం నలగండ్లలో ఇళ్లు కొనాలి అంటే వామ్మో అంత దూరం ఎందుకులే అనుకునేవాళ్లు. ఇప్పుడు అదే నలగండ్లలో వామ్మో సొంతిల్లు కొనగలమా అంటూ నోరెళ్ల బెట్టే పరిస్థితి వచ్చేంది. అంతలా పదేళ్ల కాలంలో చూస్తూ చూస్తూనే నలగండ్ల రియల్ రంగం ఊహించని స్థాయిలో ఎదిగింది. నలగండ్ల సమీపంలో ముళ్లపొదలు, నిర్మాణుష్య ప్రాంతాలు సైతం బుల్డోజర్లతో తవ్వి ప్రధాన రహదారులుగా మార్చేస్తున్నారు. తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటూ విదేశాలలో వారి పిల్లలు స్థరపడ్డారంటే కచ్చితంగా నలగండ్లలో కనీసం ఓ వందగజాల స్థలం లేదా లగ్జరీ అపార్ట్మెంట్‌లో ఖరీదైన ఫ్లాట్ ఇప్పటికే కొనేసి ఉంటారు. ఒకప్పుడు చేతినిండా బ్లాక్ మనీ ఉన్నవాళ్లు సైతం ఇలా నలగండ్లలో కారుచౌకకు భూములు భారీగా కొనేశారు. ఇప్పుడు అవే భూములు బంగారాన్ని తలదన్నేలా డిమాండ్ పలుకుతున్నాయి.

విశాలమైన రోడ్లు, గ్రీనరీ మధ్యలో కాలనీలతో కాలుష్యానికి దూరంగా ఉన్న నలగండ్ల,రియల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. విదేశాల?లో ఉద్యోగాలు, బ్లాక్ మనీ పెట్టుబడిగా పెట్టేవారికి నల్లగండ్ల అనుకూల ప్రాంతంగా మారింది.

నలగండ్లలో స్థలాల రేట్లు ఇలా ఉన్నాయి.

ప్రాంతం/లేఅవుట్ రకం సగటు గజం ధర 100 గజాలల అంచనా ధర

వెంచర్ లోపలి ప్లాట్లు లక్ష నుంచి లక్షన్నర కోటి నుంచి కోటిన్నర పెట్టాలి.

హుడా లే అవుట్స్ లక్షన్నర పైమాటే కోటిన్నర పైగా పెట్టాలి

రోడ్డుకు సమీపంలో ఉన్న ప్లాట్లు రెండు లక్షల పై మాటే రెండు కోట్లు ఖర్చు చేయాలి

మెయిన్ రోడ్డుకు ఆనుకొని ప్లాట్ ఉంటే మూడు లక్షలపై మాటే మూడు కోట్లపైగా పెట్టాలి.

నలగండ్ల పరిసర ప్రాంతాల్లో గజం భూమి కొనాలంటే అక్షరాల లక్ష పెట్టాల్సిందే. వందగజాలు జాగా మీ సొంతం కావాలంటే కోటికిపైగా చెల్లించుకోవాల్సిందే. అదికూడా వెంచర్ కాస్త లోపలకు ఉన్న ప్లాట్లు మాత్రమే మీకు దక్కుతాయి. అలా కాదని రోడ్డు కాస్త సమీపంలో వంద గజాలు భూమి కొనాలనుకుంటే తక్కువలో తక్కువగా 2కోట్లు పైమాటే. తెల్లాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు నలగండ్లకు దగ్గరగా ఉండంతో ఐటీ ఉద్యోగులు నలగండ్లపై కన్నేశారు. ట్రాఫిక్ కష్టాల లేకుండా త్వరగా ఆఫీసులకు వెళ్లాంటే నలగండ్ల అనువైన ప్రాంతం కావడంతో గత రెండేళ్ల కాలంలో ఇక్కడ రియల్ భూమ్ పిక్స్‌కు చేరుకుంది. ఇక్కడున్న హుడా లేవుట్‌లో గజం భూమి లక్షలకు పైమాటే అదే రోడ్డుకు సమీపంలో ఉంటే రెట్టింపు ధరలు పలుకుతున్నాయి. గోపనపల్లి పరిసర ప్రాంతాల నుంచి గచ్చిబౌలి వచ్చేవారికి నల్లగండ్ల షార్ట్ కట్‌గా మారింది. గత ఏడాది కాలంగా ఇక్కడ రియల్ రంగం అత్యంత వేగంగా పరుగులు పెడుతోంది. నలగండ్ల రియల్ ఎస్టేట్ రంగం మధ్య తరగతి అంచానాలు దాటి ఆకాశాన్ని తాకుతోంది. అమ్మకాలు అంతలా లేక పోయినా ధరలు మాత్రం కిందికి దిగనంటున్నాయి. సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలంటే, అపార్ట్మెంట్ లలో ఫ్లాట్లు కొనండి కానీ, ఇండివీడ్యూవల్ హౌస్ అంటూ కనీసం ఆలోచనలకు కూడా రానివ్వొద్దంటున్నారు స్థానికులు. ప్రధాన రహదారికి ఆనుకున్న స్థలాలకు డిమాండ్ పీక్స్ కు చేరుకుంది. వీటిలో గజం స్థలం 3లక్షలు, వంద గజాలు మూడు కోట్లకుపైగా అమ్మకాలు సాగుతున్నాయంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. రియల్ ఎస్టేట్ దెబ్బకు నలగండ్ల సమీప ప్రాంతాల్లో ఇంటి అద్దెలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. ఒకప్పుడు మహా అయితే నెలకు 5వేలు అద్దె ఉండే సింగిల్ బెడ్ ఇళ్లు ఇప్పుడు 15వేలు దాటింది. అదే అపార్ట్మెంట్‌లో మంచి ఫ్లాట్‌లో అద్దెకు ఉండాలంటే అర లక్ష నెలకు అద్దెకు చెల్లించాల్సిందే. ఐటీ ఉద్యోగులకు పెట్టుబడి పెట్టేందుకు అత్యంత అనుకూలమైన ప్రాంతం కావడంతో హైదరాబాద్ నగరంలో నలగండ్ల రియల్ భూమ్ తగ్గేదే లే అన్నట్లుగా దూసుకుపోతోంది. నల్గగండ్లకు సమీపంలోనే ప్రధాన కార్యాలయాలు ఉండటంతో ఇక్కడ ఐటీ ఉద్యోగులు సంఖ్య విపరీతంగా పెరుగుతోంది.

సొంత ఇళ్లు, ఫ్లాట్లు, స్థాలాలు ఇలా కనిపిస్తే కొనేద్దాం అనేంతలా ఐటీ ఉద్యోగులు నల్లగండ్లపై ఆశక్తి చూపడంతో నల్లగండ్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలు సైతం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# మిల్లర్లపై నిబంధనల కత్తి

హైదరాబాద్, మే 23, ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టుగా ఉంది. తాము నిర్వర్తించాల్సిన బాధ్యతలను సరిగా నిర్వహించకుండా, రాష్ట్రంలోని ప్రైవేటు రైస్ మిల్లర్లపై పడుతుండటంతో.. నిర్దిష్ట సమయంలోగా బియ్యాన్ని అటు ఎఫ్‌సీఐకి, ఇటు సివిల్ సప్లకి సరఫరా చేయలేక, చివరికి డిఫాల్టర్లుగా మిగులుతున్నామని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. ఇలా డిఫాల్టర్లుగా మారకుండా ఉండేందుకు రైస్ మిల్లర్లు పక్కదారిపట్టేలా ప్రభుత్వమే నిబంధనల పేరుతో తమ భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందని వారంటున్నారు. పైగా తాము పాటించని నిబంధనలను బూచిగా చూపెడుతూ, 25 శాతం పెనాల్టీని.. దానికి తోడు గా 12 శాతం వడ్డీని కూడా వసూలుచేస్తూ, తమ నడ్డి విరుస్తున్నట్టు రైస్ మిల్లర్లు గగ్గోలు పెడుతున్నారు. దీనితో వీటన్నింటినీ భరించే శక్తి లేక, అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నట్టు మిల్లర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రతి సీజన్‌లోనూ ధాన్యం సరఫరా నుంచే రైస్ మిల్లర్లపై ఒత్తిడి మొదలవుతుందని వారంటున్నారు. నిజానికి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయాలి. ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం బియ్యాన్ని మిల్లర్లు ఇవ్వాలి. బియ్యాన్ని మిల్లర్లు రవాణా చేసేటప్పుడు గోదాముల్లో సరైన స్థలం ఉండాలి. ఈ మూడు అంశాల్లో ప్రభుత్వ అధికారులు, సివిల్‌సప్ల విభాగాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే.. రైస్ మిల్లర్లు నిర్దేశించిన ప్రమాణాలమేరకు, నిర్దిష్టమైన సమయంలోగా బియ్యాన్ని అప్పగిస్తారు. అయితే ఈ మూడు అంశాలనుకూడా ప్రభుత్వం తరఫున ఎవరూ సక్రమంగా పాటించడం లేదు. దీనితోనే అసలైన తకరారు మొదలవుతుందని రైస్ మిల్లర్లు అంటున్నారు.

× ధాన్యం నాణ్యతతో ఉండటం లేదు. 3 శాతం వరకే ముక్కిన/రంగు మారిన ధాన్యాన్ని ఇవ్వాల్సి ఉండగా.. రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా.. ఇది కాస్తా 15శాతం వరకు వెళు తోంది. క్వింటాళు ధాన్యంలో 15 శాతం.. అంతకంటే ఎక్కువగాకూడా ముక్కిన/రంగుమారిన ధాన్యం ఉంటోంది.

× సన్నరకం ధాన్యం నుంచి 10 శాతం బ్రోకెన్ శాతంతో 67 శాతం బియ్యాన్ని ఇవ్వడం అసాధ్యమని మిల్లర్లు నెత్తినోరు కొట్టుకుంటున్నారు. టెస్ట్ మిల్లింగ్ చేయమంటున్నారు. కానీ ప్రభుత్వం చేయడం లేదు.

× అటు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు గానీ, ఇటు సివిల సప్ల సంస్థకు గానీ బియ్యాన్ని సరఫరా చేసే సమయానికి గోదాములు ఖాళీగా ఉండటం లేదు. దీనితో ఆలస్యం అవుతోంది. ప్రభుత్వం విధిస్తున్న నిబంధనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉండటంతో.. రైతులు సకాలంలో బియ్యాన్ని సరఫరా చేయలేకపోతున్నారు. కొంత సర్దుబాటు చేసి పంపించిన బియ్యాన్నికూడా గోదాముల్లో ఖాళీలేదని వెనక్కి పంపిస్తుండటంతో.. తిరిగి తిరిగి.. మిల్లర్లకే చుట్టుకుంటోంది. నిర్దేశించిన గడవులోగా బియ్యాన్ని సరఫరా చేయకపోవడంతో.. డిఫాల్టర్లుగా మిగిలిపోతున్నారు. పైగా ఇవ్వాల్సిన బియ్యాన్ని 25 శాతం పెనాల్టీతో.. అదనంగా మరో 12 శాతం వడ్డీతో చెల్లించాలని ప్రభుత్వం నిర్దేశించడంతో.. రైస్ మిల్లర్ల పరిస్థితి పెనంమీది నుంచి పొయ్యిలో పడ్డట్టుగా అవుతోంది.

ఉదాహరణకు.. 100 క్వింటాళ్ల బియ్యాన్ని నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సీఐకిగానీ, సివిల్ సప్లకిగానీ సరఫరా చేయకపోతే.. సదరు మిల్లరుపై 25 శాతం పెనాల్టీ విధిస్తున్నారు. అంటే మొత్తం 125 క్వింటాళ్ళ బియ్యం ఇవ్వాలన్నమాట. పైగా దీనికి అదనంగా మరో 12 శాతం వడ్డీ విధిస్తారు. అసలు సరఫరాచేసే ధాన్యం నాణ్యంగా లేకపోవడం, ఏవిధంగా చూసినా.. 67 శాతం రాని బియ్యాన్ని ఇవ్వాలంటున్న అధికారులు.. ఇవ్వకపోతే 25 శాతం పెనాల్టీ, అదనంగా 12 శాతం వడ్డీతో తమ నడ్డి విరుస్తున్నారని రైస్ మిల్లర్లు వాపోతున్నారు.

సుమారు 400 డిఫాల్ట్ రైస్ మిల్లులు..

ఇలాంటి పరిస్థితుల ప్రభావంతోనే.. రాష్ట్రంలో డిఫాల్టర్ రైస్ మిల్లుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నాయని రైస్ మిల్లర్ల సంఘం నాయకులు నెత్తినోరు బాదుకుంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 400 వరకు డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు ఉన్నాయని వారంటున్నారు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా.. తమ వైపు ఉన్న ఇబ్బందులు, కష్టాలు, సమస్యలను పట్టించుకున్నపాపాన పోలేదంటూ వాపోతున్నారు. ఈ కష్టాలు, నష్టాలు, పెనాల్టీలు, వడ్డీల బారిన పడకుండా ఉండేందుకు పలువురు మిల్లర్లు అక్రమాలకు తెరతీస్తూ.. పక్కదాని పడుతున్నారని వారంటున్నారు. నిబంధనల బూచి చూపెట్టి.. తమ నుంచి బియ్యాన్ని రాబట్టేందుకు పెనాల్టీలు, వడ్డీలు విధిస్తున్న ప్రభుత్వం.. నాణ్యమైన ధాన్యం సరఫరా, టెస్ట్ మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన బియ్యం శాతం నిర్ధారణ, సకాలంలో గోదాముల్లో ఖాళీ స్థలం ఉంచేలా చూడాల్సిన బాధ్యతలను మాత్రం విస్మరిస్తుందని వారంటున్నారు.

ఈ ధోరణి ఇలాగే కొనసాగితే.. భవిష్యత్తులో రైస్ మిల్లర్ల వ్యవస్థ పూర్తిగా కునారిల్లిపోవడమో, లేక ధాన్యం మిల్లింగు చేయకుండా చేతులెత్తేయడమో జరుగుతుందని మిల్లర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ముందుకురావాలని వారు కోరుతున్నారు.

రైస్ మిల్లర్ల మెడకు..

ఈ మూడు ముఖ్యమైన అంశాల్లో ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించకపోవడంతో.. రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారుతున్నారని మిల్లర్లు వాపోతున్నారు. 15 శాతం ముక్కిన/రంగు మారిన ధాన్యం ఇచ్చి.. 2 శాతం ముక్కిన/రంగు మారిన బియ్యం ఇస్తే తీసుకోవడం లేదు. మరీ ముఖ్యంగా ఎఫ్‌సీఐ అయితే.. 0.5 శాతం ఉన్నా.. ససేమిరా అంటూ వెనక్కి పంపిస్తున్నారు. 3 శాతం నిబంధనను ప్రభుత్వ పాటించడం లేదు. పైగా 67 శాతం బియ్యం రావంటున్నా.. బలవంతంగా మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపిస్తున్నారు. మరి 15 శాతం ముక్కిన/రంగుమారిన ధాన్యంతో 67 శాతం బియ్యాన్ని ఎలా సరఫరా చేయాలంటూ మిల్లర్లు తలలు బాదుకుంటున్నారు. ఇదే సమయంలో వీలైనంత బియ్యాన్ని ఎఫ్‌సీఐకి, సివిల్ సప్లకి రవాణా చేసినా, గోదాముల్లో కొరత కారణంగా ఆలస్యం అవుతోంది. దీని ప్రభావం రైస్ మిల్లర్లపైనే పడుతోంది.

# బండి ఫ్యూచర్ ఏంటీ...



కరీంనగర్, మే 23, తెలంగాణ బీజేపీలో ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్న బండి సంజయ్ కుమార్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. అమిత్ షా , మోదీల నమ్మకస్తుడిగా, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపించే నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, ఇటీవలి కొన్ని పరిణామాలు ఆయన ప్రమోషన్‌కు అడ్డంకిగా మారుతాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మోదీ 3.0 క్యాబినెట్‌లో ప్రస్తుతం సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు త్వరలో జరగబోయే విస్తరణలో కేబినెట్ ర్యాంక్ దక్కుతుందనే ప్రచారం ఒకవైపు సాగుతోంది. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకు ఆయన వేసిన పునాదులు, క్షేత్రస్థాయి కార్యకర్తల్లో ఆయనకున్న క్రేజ్ దీనికి ప్రధాన కారణాలు. అయితే, ఈ సమీకరణాల్లో ఆయన కుమారుడికి సంబంధించిన కేసు పరిణామాలు హైకమాండ్ నిర్ణయంపై ప్రభావం చూపుతాయా అన్నది అసలు ప్రశ్న. ఒకవేళ ఆయనకు ప్రమోషన్ ఇస్తే, పార్టీ క్రమశిక్షణ కంటే విన్నింగ్ హార్స్ కే ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడం బండి సంజయ్‌కు ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్. రాష్ట్రంలో బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతలతో బ్యాలెన్స్ చేయాలంటే, బండి సంజయ్‌ను కేంద్రంలో కీలకమైన పదవిలో ఉంచడం ఢిల్లీ పెద్దలకు అనివార్యం. కేవలం పనితీరునే కాకుండా, 2028లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ హైకమాండ్ ఆయనను పక్కన పెట్టే సాహసం చేయకపోవచ్చు. బండి సంజయ్ కుమారుడు పోక్సో కేసులో ఇరుక్కోవడం ఆయనకు సమస్యగా మారింది. బీజేపీ ఎప్పుడూ వారసత్వ రాజకీయాలకు , అక్రమాలకు వ్యతిరేకమని చెబుతుంటుంది. ఈ వివాదం సమయంలో ఆయనకు కేబినెట్ ర్యాంక్ ఇస్తే, ఆరోపణలు ఉన్న కుటుంబ సభ్యుల పట్ల పార్టీ మెతక వైఖరి అవలంబిస్తోందనే సంకేతాలు వెళ్తాయి. ఒకవేళ ఇదే కారణంతో ఆయనను తప్పిస్తే లేదా ఉన్న పదవిలోనే ఉంచితే మాత్రం, అది సంజయ్ రాజకీయ ప్రస్థానానికి ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదే అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు తెలంగాణ బీజేపీ అంటే బండి సంజయ్ అన్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు ఈటల రాజేందర్ జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతున్నారు, రఘునందన్ రావు వంటి వారు కూడా రేసులో ఉన్నారు. ఈ క్రమంలో తన ఉనికిని కాపాడుకోవడానికి సంజయ్ తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. పార్టీపై ఎంతో నమ్మకంగా ఉన్నానని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అదిష్టానం ఏ బాధ్యత ఇచ్చినా చేస్తానని ఆయన చెబుతున్నప్పటికీ, లోపల మాత్రం ప్రమోషన్ కోసం గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో కేబినెట్ మంత్రులుగా ఉండేవారికి కేవలం దూకుడు మాత్రమే కాదు, పరిపాలనా దక్షత కూడా ఉండాలని అధిష్టానం భావిస్తోంది. బండి సంజయ్ కేవలం హిందుత్వ ఫేస్ గానే మిగిలిపోతారా లేక అడ్మినిస్ట్రేటర్ గా గుర్తింపు తెచ్చుకుంటారా అనే దానిపైనే ఆయన పదోన్నతి ఆధారపడి ఉంటుంది. బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక సంధి కాలంలో ఉంది. సామాజిక సమీకరణాలు ఆయనను కాపాడుతాయా లేక వివాదాలు ఆయన వేగాన్ని తగ్గిస్తాయా అన్నది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, తెలంగాణలో బీజేపీ దూకుడు తగ్గకూడదంటే బండి సంజయ్ వంటి మాస్ లీడర్ కేంద్రంలో కీలక పాత్రలో ఉండటం పార్టీకి అవసరమేనని క్యాడర్ నమ్ముతోంది.

## తాగు నీటి కోసం ఎమ్మెల్యే ధర్నా

హైదరాబాద్ జంటనగరాల్లో తాగునీటి కొరత పై ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం ఎదుట ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కార్యకర్తలకు పోలీసులకు మధ్య పెద్ద తోపులాట చోటు చేసుకావడంతో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఆయన మాట్లాడుతూ... ఎండ కాలం వచ్చిందని ముందస్తు హెచ్చరికలు చేసిన హైదరాబాద్ ప్రజలు మాకు ఓటువెయ్యలదన్న కారణం తో పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్నారు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ప్రతి రోజు 750 ఎంజిడిల నీటి సరఫరా అవసరమైతే వీరు 550 ఎంజిడిలు సరఫరా చేస్తున్నారని 200 షాటెజి ఉందని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని చెప్తుంది. ఎంత ఎక్కువ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చెయ్యాల్సివస్తే ప్రభుత్వం అంత ఫెయిల్ అయ్యిందని అర్థమని అన్నారు. మా బిఆర్ఎస్ పాలన లో కెసిఆర్ హయంలో ఎటువంటి నీటి కొరత లేకుండా చూసుకున్నామని అన్నారు. ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి ప్రతి తండాకు తాగునీటి సరఫరా చేసామని తెలిపారు. అలాంటిది ఈ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు మహానగరంలో నీటి కొరత ఎందుకు ఉన్నదని ప్రశ్నించారు

# "భారత్ సమాజ సేవ రత్న అవార్డు ? 2026" అందుకున్న ఏ. పద్మాచారి

**మాజీ కేంద్ర మంత్రుల సమక్షంలో ఘన సత్కారం**

**x సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం**

**x సమాజ సేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతానన్న పద్మాచారి**

న్యూఢిల్లీ సమాజ సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న ఏ. పద్మాచారి గారికి ప్రతిష్టాత్మకమైన "భారత్ సమాజ సేవ రత్న అవార్డు ? 2026" ప్రదానం చేయబడింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ అవార్డును ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్




ఘనంగా అందజేసింది.

ఈ అవార్డును మాజీ కేంద్ర మంత్రి ప్రొఫెసర్ మురళీ మనోహర్ జోషి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (ఎన్సీబీసీ ) చైర్మన్ జనార్దన్ సింగ్ సిగ్రీవాల్, ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్సీ సురేందర్ చౌదరి, ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జ్ఞానేంద్ర విశ్వకర్మ, అలాగే హెచ్. హెచ్. మహారాజా శ్రీమంత్ రామ్లక్ష్మణ్ సింగ్ పాల్గొన్నారు.

సమాజ సేవ, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, సామాజిక సేవకులు, ఎన్జీవోలు, బ్యూరోక్రాట్లు మరియు వినోద రంగ ప్రముఖులను ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం సత్కరిస్తూ వస్తోంది.

ఈ సందర్భంగా ఏ. పద్మాచారి మాట్లాడుతూ, తన సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవించిన ఆల్ మీడియా కౌన్సిల్ ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను, సమాజ సేవలో ఇంకా ఎక్కువ అంకితభావంతో పనిచేయాలనే ప్రేరణను ఇచ్చిందని పేర్కొన్నారు

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో ప్రజలు భాగస్వాములు కావాలిః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతిః తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా నిలపడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం ఉదయం నారాయణపురం వద్ద ఉన్న చేపల మార్కెట్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తో పాటు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ జూన్ 22వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలు, కార్పోరేషన్స్ లో జరుగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నాలుగు వారాలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో అంశంతో నగరాన్ని శుభ్రపరచడమే ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యమని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు. స్వచ్ఛసర్వేక్షణ్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి మూడవ శనివారం పరిశుభ్ర నగరాలు, పంచాయితీల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ దేవికుమారి, డి.ఈ. లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు శ్రీకృష్ణ యాదవ్ నగర్ లో పోలీసులు తనిఖీలు



ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణ యాదవ్ నగర్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం 05:30 గంటల నుండి 08:00 గంటల వరకు శ్రీ కృష్ణ యాదవ నగర్, సత్రంపాడు ప్రాంతంలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడినది.

ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కే రామకృష్ణ, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సై గౌరీ శంకర్ ఇతర సిబ్బంది 60 మంది పాల్గోన్నారు.

సరియైన పత్రాలు లేని వాహనాలు ? 18 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఒక పెండింగ్ అరెస్టు చేసారు. ఇద్దరు పాత నేరస్థులను గుర్తించారు. గంజాయి గుర్తింపు టెస్ట్ కిట్ల ద్వారా 15 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 02 మందికి టెస్ట్లో పాజిటివ్ వచ్చినది. సంబంధిత వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. ట్టబడుతున్నవి.

## ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి జిల్లా ఎస్పీ డి.జానకి,

**జిల్లాలోని 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత వాహన తనిఖీలు**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు**

**డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్పై కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ హెచ్చరిక**

మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు శుక్రవారం రాత్రి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. . జిల్లాలోని 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరియు చెక్పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.



జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు మరియు ప్రయాణికులు సీట్ బెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కేవలం కొన్ని నిమిషాల నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, అరవ శ్రీధర్కు జనసేన అధినేత పవన్ కల్యాణ్ నుండి పిలుపు

అమరావతి ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, ఆరవ శ్రీధర్ కు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నుంచి పిలుపువచ్చింది. అరవ శ్రీధర్పై లైంగిక ఆరోపణలు, బాలరాజుపై పలు ఆరోపణల నేపథ్యంలో.. ఇద్దరు ఎమ్మెల్యేలను పవన్ కళ్యాణ్ పిలవడంపై ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. ఇప్పటికే అరవ శ్రీధర్పై పవన్ కళ్యాణ్కు త్రిసభ్య కమిటీ నివేదిక ఇచ్చింది. పంచాయతీరాజ్ శాఖపై సమీక్ష అనంతరం, ఇరువురు ఎమ్మెల్యేలతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చర్చించే అవకాశం వుంది.

# వైఎస్ జగన్ బాధితుడు కాదు... నిందితుడు మంత్రి పయ్యావుల

అమరావతి వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ ఫ్యామిలీ అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. జగన్ బాధితుడు కాదు... నిందితుడంటూ వ్యాఖ్యానించారు.

జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తాడు. గతంలో నన్ను సన్మానించాలని అన్నాడు... నిన్నటికి నిన్న తనంత మంచోడు లేడని సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకున్నాడు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడు... అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయి... రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచింది. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చింది. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారు.. ఇదీ రాజారెడ్డి చరిత్ర. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు ఎలిబీ సృష్టించుకోవడం అనేది వైఎస్ ఫ్యామిలీతోనే మొదలైందని అన్నారు.

లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయానకం సృష్టించి లొంగదీసుకున్నారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయి. రాజారెడ్డి నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తాం. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ను కంట్రోల్లోకి వచ్చింది. వైఎస్ ఫ్యామిలీ మొదలు పెట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేయడానికి 30 ఏళ్లు పట్టింది. జగన్ బాధితుడు కాదు.. నిందితుడు రప్పా రప్పా అంటే వారితో ఫొటోలు దిగుతారు. సొంత పార్టీ కార్యకర్త కారు కింద నలిగిపోయిన పట్టించుకోరు. ఇవాళ గొడ్డలి అంటే జగన్ మోహన్ రెడ్డికి ఉలికిపాటుకు గురవుతున్నారు. గొడ్డలిపోటును గుండెపోటుగా చూపించగలరు. నిజాలను ప్రజలకు చెప్పాలి... అవగాహన కల్పించాలి. అందుకే గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం... గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్. ఓ తరానికి ఉపాధి కల్పించేలా చంద్రబాబు అవకాశాలు సృష్టించారు. జగన్ మోహన్ రెడ్డి ఉపాధి అవకాశాలను పోగొడుతున్నాడని అన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ను సిజ్ చేయాలి

**ప్రభుత్వ అనుమతులు రాకముందే స్కూల్లు ఏర్పాటు చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్**



ఎమ్మిగనూరు పట్టణం లో ప్రభుత్వం నిబంధనలు కు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ×ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులలో ఎటువంటి అడ్మిషన్స్ చేసుకోకూడదు అని జీవో ఇచ్చిన కూడా ఎమ్మిగనూరు లో మాత్రం నిబంధనలు బేఖతార్ చేస్తూ ముందుస్తూ అడ్మిషన్స్ చేసుకోవడమే కాకుండా డొనేషన్స్ రూపంలో వేల రూపాయలు ను తల్లితండ్రులు నుంచి నిలువ దోపిడీ చేస్తున్నారు. అలాగే స్కూల్స్ లో పనిచేసే టీచర్స్ కి అడ్మిషన్స్ టార్గెట్ లు ఇచ్చి అవి పూర్తి చేయాలి అని లేనిపక్షం లో ఉద్యోగం నుంచి తొలగిస్తామని టీచర్లకు స్కూల్ యాజమాన్యలు వేధిస్తున్నారు. ఇంకా కొన్ని స్కూల్స్ కి ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు రాకున్నా అప్పుడే స్కూల్స్ ని ఏర్పాటు చేసి రంగు రంగుల కరపత్రలు పంచుతు విద్యార్థులును మరియు తల్లితండ్రులు ను మోసం చేస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి అయినా విద్య శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలు ను పాటించని స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోని సిజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రత్యక్షంగా స్కూళ్ల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నాయకులు నర్సింహా నాయుడు, బాబా,మహబూబ్, లక్ష్మన్న, షైక్ష తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఉపయోగిస్తాను : చదలవాడ శ్రీనివాసరావు



మానవతా వాది కళా పోషకులు చదలవాడ శ్రీనివాసరావు ని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ధి సంస్థ బోర్డ్ అఫ్ డైరక్టర్ గా నియమించిన శుభ సందర్భంలో తెలుగు ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ పాలక మండలి శ్రీనివాసరావు గారిని కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది. అధ్యక్షులు బత్తుల ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి సురేష్ కొండేటి చదలవాడ శ్రీనివాస్ రావు గార్కి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియ చేసారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తనవంతు కృషి చేసెందుకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుస్తానని, పరిశ్రమలో చిన్నా పెద్ద భేదం లేకుండా అందరికి అందుబాటులో ఉంటానని చదలవాడ శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా తెలియచేసారు ఈ కార్యక్రమంలోఫిల్మ్ క్రిటిక్స్ పాలక మండలి సభ్యులు బాల రెడ్డి, యం గిరిధర్, చదలవాడ భరద్వాజ, అప్పాజీ, పర్వీన్, బాబీ నవీన్ తదితరులు శ్రీనివాస్ రావు గార్కి అభినందనలు తెలియ చేసారు

## చర్చనీయాంశంగా మారిన.. 'నో వెహికల్ డే' పాటించని 'మంత్రి కొల్లు రవీంద్ర' వ్యవహారం..!

అమరావతి మంత్రులు పాటించాల్సి వున్న ప్రతి శుక్రవారం నో వెహికల్ డేను మంత్రి కొల్లు రవీంద్ర పాటించకపోవడం చర్చనీయాంశమయింది. ఇంధన పొదుపుపై సీఎం చంద్రబాబు సూచనలు ఉన్నప్పటికీ.. కాన్వాయ్తో మంతకరి పర్యటన చేసారు. కర్నూలు నుంచి అనంతపురం వరకు నాలుగు వాహనాలతో ప్రయాణించారన్న విమర్శలు వచ్చాయి. “సీఎం చెప్పిందే మంత్రులు పాటించకపోతే ఎలా..?” అంటూ రాజకీయ వర్గాల్లో ప్రశ్నలు మొదలయ్యాయి. “పొదుపు మాటల్లోనేనా..?” అంటూ సోషల్ మీడియాలో చర్చ జరగుతోంది. ప్రభుత్వ పొదుపు నిర్ణయాలపై మంత్రుల వ్యవహార శైలే ఇప్పుడు చర్చనీయాంశం అయింది.

# రావు బహదూర్' మూవీ నుంచి 'ది వరల్డ్ అఫ్ రావు బహదూర్'



సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ థ్రిల్లర్ 'రావు బహదూర్' చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. వెంకటేష్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమే కాకుండా కథ, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, అలాగే ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'ఓ సుందరి' పాట సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి.

తాజాగా మేకర్స్ 'ఇంటూ ది వరల్డ్ ఆఫ్ రావు బహదూర్' పేరుతో ఓ బీటీఎస్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో చిత్ర నిర్మాణ వైభవం, ప్రీ-ప్రొడక్షన్ పనులు, ప్రోస్తెటిక్ మేకప్, భారీ సెట్స్, షూటింగ్ విశేషాలను చూపిస్తూ సినిమా స్కేల్‌ను పరిచయం చేశారు. విజువల్‌గా అద్భుతంగా, పాత్రల ఆధారంగా నడిచే ఓ విభిన్నమైన సినిమాటిక్ అనుభవాన్ని ఈ చిత్రం అందించబోతోందనే సంకేతాలు ఈ వీడియోలో కనిపిస్తున్నాయి.


ఈ వీడియోలో ప్రధాన ఆకర్షణ సత్యదేవ్ చేసిన అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్. సెట్స్‌కు వచ్చిన తర్వాత ఆయన ప్రత్యేక మేకప్, స్టైలింగ్ ప్రక్రియలో పాల్గొనే విధానాన్ని ఇందులో చూపించారు. వయసు మీద పడిన రాజరిక పాత్ర కోసం బాల్డ్ క్యాప్, ప్రత్యేక ప్రోస్తెటిక్స్, పొడవాటి తెల్లజుట్టు, దట్టమైన గడ్డం, మెలితిరిగిన మీసాలతో ఆయన ట్రాన్స్ఫర్మేషన్ అయ్యారు. ప్రత్యేక కాంటాక్ట్ లెన్సులు, గ్రాండ్ గా డిజైన్ చేసిన షేర్వాణీ, ముత్యాల హారాలు, సంప్రదాయ తలపాగా వంటి గెటప్ తో సత్యదేవ్ రాజవంశీయుడి హుందాతనాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. సినిమాలో ఆయన విభిన్న లుక్స్‌ను కూడా ఈ వీడియోలో చూపించారు.

సత్యదేవ్ ట్రాన్స్ఫర్మేషన్ పాటు చిత్ర నిర్మాణ విలువలు కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. వింటేజ్ శైలిలో నిర్మించిన భారీ ఇండోర్ సెట్స్, విశాలమైన ఔట్‌డోర్ లొకేషన్స్, యాక్షన్ సన్నివేశాల కోసం జరిగిన ప్రత్యేక శిక్షణ వంటి అంశాలు సినిమాలో దర్శకుడు ప్లాన్ చేసిన భారీ కాన్వాస్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాకా, మాస్టర్ కిరణ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమాటోగ్రాఫర్ కార్తిక్ పరమార్, సంగీతం స్మరణ్ సాయి, ప్రొడక్షన్ డిజైనర్ గా రోహన్ సింగ్ పని చేస్తున్నారు

'రావు బహదూర్' ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందించేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్రం జూలై 3న థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: సత్య దేవ్, వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, మాస్టర్ కిరణ్

# అఖిల్ అక్కినేని 'లెనిన్' మూవీ టీజర్



మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మిస్తున్న చిత్రం 'లెనిన్'. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఈ చిత్రం జూన్ 26న థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. ఇప్పటివరకు విడుదలైన పోస్టర్లు, పాటలు, గ్లింప్స్ అన్నీ కూడా ప్రేక్షకులలో ఆసక్తిని పెంచేశాయి. కింగ్ నాగార్జున సినీ జర్నీ ప్రారంభించి, టాలీవుడ్‌లో అడుగు పెట్టి నలభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'లెనిన్' నుంచి టీజర్‌ను విడుదల చేశారు.

'మనోడు వస్తున్నాడు' అనే డైలాగ్‌తో 'లెనిన్' టీజర్ మీద హైప్ పెరిగింది. 'నేను తప్పిపోయి రాలేదు మచ్చా.. మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చిన' అని చెప్పిన డైలాగ్‌తో హీరో పాత్రలోని ఇంటెన్సిటీని చూపించారు. స్టేజ్ మీద నాటకాల్లో భాగంగా సీనియర్ ఎన్టీఆర్ శక్తివంతమైన డైలాగ్‌లను భాగ్యశ్రీ బోర్సే చెప్పిన తీరు బాగుంది. అఖిల్, భాగ్యశ్రీల మధ్య కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. చిత్తూరు యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్స్, ఆయన బాడీ లాంగ్వేజ్, రగ్డ్ లుక్ అన్నీ కూడా హైలెట్‌గా నిలిచాయి.

అఖిల్ గత చిత్రాలతో పోలిస్తే ఈ 'లెనిన్'లో పూర్తి డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్నారు. అఖిల్ డైలాగ్ డెలివరి, చిత్తూరు యాసను పలికించిన తీరు, మాస్ రగ్డ్ లుక్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ని కట్టి పడేసేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్, తమన్ అందించిన ఆర్ఆర్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. 'లెనిన్' ఇంటెన్స్ ఎమోషన్స్‌తో పీరియాడిక్ విలేజ్ డ్రామాగా రాబోతోందని టీజర్ చూస్తే తెలుస్తోంది. ఈ టీజర్‌లో శివాజీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించారు.

ఈ చిత్రానికి తమన్ ఎస్ సంగీతం, లియోన్ బ్రిట్టో సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ చిత్రం జూన్ 26, 2026న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

తారాగణం : అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే, శివాజీ తదితరులు

# సౌతిండియా హీరోయిన్ ప్రియ భవానీ శంకర్ చేతుల మీదుగా వెలచెర్రీలో ఘనంగా 'కలర్స్ 2.0' వెల్నెస్ సెంటర్ ప్రారంభం




చెన్నై: ప్రముఖ వెల్నెస్ ఽ హెల్త్‌కేర్ సంస్థ 'కలర్స్' చెన్నై నగరంలో తన సేవలను మరింత విస్తరిస్తోంది. వెలచెర్రీ (ఎవశ్రీజీఇఫ్ఘవతీఎ)లోని మహేశ్వరీ నగర్‌లో 100 ఫీట్ రోడ్ వద్ద అత్యాధునిక సదుపాయాలతో రూపొందించిన 'కలర్స్ 2.0' వెల్నెస్ సెంటర్‌ను సౌతిండియా హీరోయిన్ ప్రియ భవానీ శంకర్ ఘనంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించిన ఆమెకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రియ భవానీ శంకర్ మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరికీ పెద్ద సవాలుగా మారిందన్నారు. అందం అనేది కేవలం బాహ్య రూపానికి మాత్రమే పరిమితం కాదని, ఆరోగ్యకరమైన జీవన విధానం, సరైన ఆహారపు అలవాట్లు, ఫిట్‌నెస్‌పై శ్రద్ధ పెట్టడం ద్వారా నిజమైన అందం వెలుగులోకి వస్తుందన్నారు. బరువు నియంత్రణ, చర్మం, జుట్టు సమస్యలతో బాధపడుతున్న వారికి ఇలాంటి ప్రత్యేక వెల్నెస్ సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. చెన్నై ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాల సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.

కలర్స్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన తమ సంస్థ ఇప్పుడు తమిళనాడులో కూడా వేగంగా విస్తరిస్తోందన్నారు. కుంభకోణం తర్వాత చెన్నైలో మరో ప్రీమియం సెంటర్‌ను ప్రారంభించామని, ప్రస్తుతం వెలచెర్రీలో కొత్త బ్రాంచీ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. గత 22 ఏళ్లుగా వెల్నెస్ రంగంలో సేవలందిస్తున్న తమ సంస్థ, బరువు నియంత్రణ ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు ఉపశమనం కలిగించే ప్రత్యేక ప్రోగ్రామ్‌లను అందిస్తోందన్నారు.

ప్రస్తుతం తమ సంస్థలో 250 మందికి పైగా న్యూట్రిషనిస్టులు, వందమంది నిపుణులైన వైద్యులు, 2000 మందికి పైగా శిక్షణ పొందిన టెక్నీషియన్లు సేవలందిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా జూ-ఈఆం ఆమోదం పొందిన పరికరాలతో అంతర్జాతీయ స్థాయి వెల్నెస్ సేవలను 'కలర్స్ 2.0' ద్వారా అందిస్తున్నామని చెప్పారు.

మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య అవసరాలు మారుతున్న నేపథ్యంలో అత్యాధునిక సదుపాయాలతో ఈ సెంటర్‌ను రూపొందించామని తెలిపారు. చెన్నై ప్రజల జీవనశైలిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వెల్నెస్ ప్రోగ్రామ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు.

ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా డెర్మటాలజీ, వెల్నెస్ సేవలను సమగ్రంగా అందిస్తున్న సంస్థగా 'కలర్స్' ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. నిపుణులైన డెర్మటాలజిస్టులు, ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన సిబ్బందితో వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడం తమ లక్ష్యమని తెలిపారు.

5ఎం మీడియా ఆధ్వర్యంలో జైదీప్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక యువతతో పాటు పలువురు ప్రముఖులు, వెల్నెస్ రంగానికి చెందిన నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెలచెర్రీలో ప్రారంభమైన 'కలర్స్ 2.0' ద్వారా అత్యాధునిక వెల్నెస్ సేవలు మరింత చేరువ కావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# "అగ్లీ స్టోరీ" చిత్రానికి వచ్చిన స్పందనకు చిత్ర టీం థాంక్యూ మీట్

నందు, అవికా గోర్ జంటగా నటిస్తూ నిన్న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'అగ్లీ స్టోరీ' చిత్రానికి వచ్చిన అనూష స్పందనకు ఈ చిత్ర టీం మీడియాతో కలిసి థాంక్యూ మీట్ చేయడం జరిగింది. ప్రణవ స్వరూప్ రచన దర్శకత్వంలో రియా జియా ప్రొడక్షన్స్ బ్యానర్ పై శ్రీ సాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగతాన్ని అందించగా శ్రీకాంత్ పట్నాయక్ ఎడిటింగ్ చేశారు. సుభాషిని, కొండా లక్ష్మణ్ నిర్మాతలుగా వ్యవహరించారు. శివాజి రాజా, రవి తేజ మహాదశ్యం, ప్రగ్య నయన్ తదితరులు కీలకపాత్రలు పోషించారు.

ఈ థాంక్యూ మీట్స్ సందర్భంగా హీరో నందు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. మా సినిమాకు మంచి విజయం ఇచ్చినందుకు ముందుగా మీడియా వారికి, ప్రేక్షకులకు థాంక్స్. సినిమా ఉదయంతో పోలిస్తే విడుదల అయిన రోజు సాయంత్రానికి ముందుకు వెళ్ళింది. మా సినిమాకు ఎంతో జెన్యూన్ రివ్యూస్ వచ్చాయి. నన్ను మీ ఇంట్లో మనిషిగా ఫీల్ అయ్యి మా సినిమాకు సపోర్ట్ చేస్తూ వచ్చిన మీడియాకు, ప్రేక్షకులకు చాలా థాంక్స్" అన్నారు.

నందు మాట్లాడుతూ...

× సాధారణంగా కొన్ని సన్నివేశాలు చేయడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. కాని సినిమాకు ఆ సన్నివేశాలు కావాలి కాబట్టి చేశాము. సినిమా చేసేప్పుడు మేము ఇబ్బంది పడ్డాము కాని సినిమా కోసం చేశాము. × రీసెంట్ గా వచ్చిన సినిమాలు నాకు మంచి పేరు తెచ్చాయి, నాకు అది సంతోషకరం. దాని వల్ల మంచి కథలు కూడా వస్తున్నాయి. × ఈ సినిమాలో నా నటన వల్ల నాకు మంచి స్పందన వస్తుంది అని నేను ముందుగానే అనుకున్నాను. అనుకున్నట్లే నాకు ఈ సినిమాతో మంచి పేరు తెచ్చింది. × ప్రస్తుతం అమ్మాయిలు గతంతో పోలిస్తే బలంగా ఉంటున్నారు. భర్త క్రూరంగా ఉంటే భార్యకు అతడిని భరించవలసి అవసరం లేదు. ఈ విషయంలోను ఆడవారిని సపోర్ట్ చేస్తాను. × నేను ప్రమోషన్ అలా అగ్రెసివ్ గా చేయకపోతే ఇంతమంది ప్రేక్షకులు వస్తారు అని అనుకోను. ప్రమోషన్స్ అనేది ఏది మన సినిమాను ముందుకు తీసుకుని వెళ్తుందో తెలీదు కాని కచ్చితంగా నా వంత ప్రయత్నం నేను చేస్తాను. నా తర్వాత సినిమాలకు కూడా నేను ఇలాగే ప్రమోషన్ చేస్తాను.

× నేను గతంలో సెలెక్ట్ చేసుకున్న కథలతో పోలిస్తే ఇప్పుడు కథలు సెలెక్ట్ చేయడంలో కొన్ని మార్పులు వచ్చాయి. ఇకపై రానున్న సినిమాలు కుటుంబ సమేతంగా వెళ్ళి చూసేలా ఉంటాయి.

× ఇన్ని సంవత్సరాలుగా నాకు పడిన కష్టంతో పోలిస్తే ఈ సినిమాతో చాలా బాగా పేరు వచ్చింది. నాకు పరిచయం కూడ లేని ఒక వ్యక్తి నాకోసం దేవుడిని నాకు మంచి బ్రేక్ రావాలని కోరుకుంటే నాకు చాలా ఎమోషనల్ గా అనిపించింది. × నాకు సాధారణంగా మొహమాటం ఎక్కువ. కాని ఈ ఇండస్ట్రీలో మొహమాటం పడకూడదు అని అర్థం అయింది. నేను ఉన్న అని నేనే దర్శకులకు గుర్తు చేయాలి అని సుకుమార్ గారు చెప్పిన మాట నాకు గుర్తుండిపోయింది. × ఈ సినిమాలో నా పాత్ర, పెర్ఫార్మెన్స్ కు వచ్చిన స్పందనకు 95% మా దర్శకునికే. సినిమాలో నా క్యారెక్టర్ ఎలా ఉండాలో ఆయన కచ్చితంగా వచ్చేలా చూసుకున్నారు. × ఈ సినిమా వల్ల వచ్చే కథలకు ఈ పాత్ర ఇంపాక్ట్ ఉంటుంది అనుకుంటే కొంచం ఆలోచించి కథలు సెలెక్ట్ చేసుకుంటాను.

× నేను ఎన్నో సినిమాలు చేసేప్పటికీ ఈ సినిమాలో పాత్ర నేను చేసినప్పుడు షూటింగ్ తర్వాత కూడా కాస్త ఇంపాక్ట్ అనిపించింది.

× నా భార్య గీత సినిమా చూసాక సినిమాలో తనకు నచ్చిన సన్నివేశాలు గురించి చెప్పారు. సినిమాలో పాటలు నచ్చాయి ఆమెకి. ఒక హారర్ సినిమా చూసిన ఫీలింగ్ వచ్చింది అని ఆమె చెప్పడం ఒక కంప్లైమెంట్ గా అనిపించింది. × ఈ సినిమా అందరూ సపోర్ట్ చేస్తే ఒక మంచి బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా చూస్తుంటే ఒక మలయాళం సినిమాలా అనిపించింది అంటున్నారు.

× సినిమాలో కొన్ని సన్నివేశాలు ఎప్పటికప్పుడు అనుకున్నవి. ఆ సన్నివేశాలు బాగా వర్కౌట్ అయ్యాయి. నా చిన్నప్పటి పాత్ర చేసిన అతను చాలా బాగా చేశాడు.

దర్శకుడు ప్రణవ స్వరూప్ మాట్లాడుతూ...


× ప్రస్తుతం సమాజంలో చూస్తూ ఉండే కొన్ని విషయాలు చూసి ఈ సినిమా కథను రాశాను. × ప్రేమ అనేది మారుతూ ఉంటుంది కాని కొన్ని సందర్భాలలో కొంత మంది తప్పక అలా ఉండిపోతారు. నేను ఈ సినిమా ద్వారా అది చెప్పాలి అనుకున్నాను. × నాకు నందు లాంటి నటుడు దొరకడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నా తర్వాత చిత్రం కూడా ఎమోషన్స్ మీదనే ఉంటుంది. × సహజంగా మనకు ఇష్టమైన వారు బావుండరు అని కోరుకుంటారు. ఈ సినిమాలో పెళ్లి జరిగేందుకు శివాజీ రాజా గారు కూడా అలాగే ఆలోచిస్తారు.

బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ...

× ఈ సినిమా ముందుగా చూసినప్పుడు బావుంది అనిపించింది కాని విడుదల అయిన వెంటనే మీడియా, ప్రేక్షకుల నుండి వచ్చిన స్పందనకు నాకు ఈ సినిమా మంచి పేరు సాధిస్తుంది అని అనిపించింది. నందుకు ఇప్పటి నుండి సెకండ్ ఇన్నింగ్స్ మొదలైంది అనుకోవచ్చు. × దర్శకుడు నాకు ఎంతోకాలం నుండి పరిచయం. తొలి చిత్రంతోనే ఆయనకు ఇంత మంచి విజయం రావడం సంతోషకరం. × ఈ సినిమాకు మీడియా అంతా సపోర్ట్ చేసి మరింత విజయం సాధించేందుకు తోడ్పడాలని కోరుకుంటున్నాను.

నటీనటులు : నందు, అవికా గోర్, రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ తదితరులు

# చిన్నబోయినపల్లి డీఎన్టీ యూపీఎస్‌లో ఇంగ్లీష్ మీడియం అడ్మిషన్లు..




**)ఏటూరు నాగారం, డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 23 2026**ఏటూరునాగారం మండలం లోని చిన్నబోయినపల్లి లో గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా చిన్నబోయినపల్లిలోని డీఎన్టీ యూపీఎస్ ( డి ఎన్ టి యుపిఎస్) పాఠశాల నూతన విద్యా సంవత్సరానికి సన్నద్ధమైంది. ప్రైవేట్ స్కూళ్ల ఉపాధ్యాయుల కంటే అత్యుత్తమ విద్యార్హతలు ( ఎం కామ్, ఎంఎస్సీ బీఈడీ డి ఈ డి) కలిగిన, అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో నాణ్యమైన విద్యాబోధన అందించనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ (ప్రీ-ప్రైమరీ) తో పాటు 7వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోనే విద్యాబోధన జరగనుంది. పాఠశాల నూతన విద్యాసంవత్సర వేడుకలను పురస్కరించుకుని మే 31వ తేదీ ఉదయం 9 గంటలకు పాఠశాల ప్రాంగణంలో "చదువుల పండుగ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బడిలో కొత్తగా అడ్మిషన్ పొందే ప్రతి విద్యార్థికి పాఠశాల తరపున బ్యాగ్, విద్యా సామగ్రితో కూడిన ప్రత్యేక "ఉచిత వెల్కమ్ కిట్" ను బహుకరించనున్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల పట్ల అపోహలు వీడి, సుశిక్షితులైన ఉపాధ్యాయులున్న మన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని పాఠశాల యాజమాన్య కమిటీ కోరుతోంది.

# గురుకులాల్లో గెస్ట్ ఉపాధ్యాయుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




**జహీరాబాద్, మే23 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పరిధిలోని హోతి (కె)లో గల తెలంగాణ గురుకుల పాఠశాల-జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పలు గెస్ట్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సురేఖ తెలిపారు. గెస్ట్ ఉపాధ్యాయుల నియామకాల్లో భాగంగా జూనియర్ లెక్చరర్ విభాగంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జూలజీ పోస్టులు, అలాగే పీజీటీ విభాగంలో తెలుగు, మ్యాథ్స్, బయో సైన్స్, ఇంగ్లీష్, హిందీ పోస్టులతో పాటు టీజీటీ విభాగంలో ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టుల ఖాళీలను భర్తీ చేయనున్నారన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు తమ పోస్టులకు తగినట్లుగా సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, బిఎడ్, టెట్ వంటి ఇతర అవసరమైన విద్యార్హత ధృవీకరణ పత్రాల నకళ్ళతో మే 30 సాయంత్రం 5:00 గంటల లోపు హోతి (కె) తెలంగాణ గురుకుల పాఠశాల-జూనియర్ కళాశాల కార్యాలయంలో సంప్రదించి తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు.

దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు జూన్ 2 తేదీన ఉదయం 10:00 గంటల నుండి మునిపల్లి మండలం లింగంపల్లిలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల- జూనియర్ కళాశాల వేదికగా డెమో కం. ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సురేఖ తెలిపారు.

# కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 23 2026 ములుగు** శనివారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీ కోయగూడెం లోని జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించి పలు వివరాలపై ఆరా తీశారు.

మల్లంపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించే ప్రతిపాదన దృష్ట్యా గురుకుల విద్యార్థులకు హాస్టల్ వసతి, అదనపు తరగతి గదుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డి సి ఓ వెంకటేశ్వర్లు, డి ఈ రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్లూర్ లాల్ సాబ్ దర్గాలోబోరబండ సమద్ దావత్ లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ మిత్ర బృందం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 23 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో లాల్ సాబ్ దర్గా లొ బోరబండ సమాద్ దావత్ లో మిత్రులందరు దర్గా వద్ద దావత్ లో ఒకరిని ఒకరు ప్రేమతో ఆప్యాయంగా అలైబలై తీసుకుంటూ చిరునవ్వుతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ సంతోషాన్ని పంచుకున్నట్టు మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ తెలిపారు

# జొన్నల కొనుగోలు కేంద్రాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలి - ఆత్మ చైర్మన్ రామలింగారెడ్డి



**జహీరాబాద్, మే 23 ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతుల నుండి జొన్నలను కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేసిన కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ చైర్మన్ రామలింగారెడ్డి తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సీడీసీ చైర్మన్ మోబిన్, ఏ డి ఏ బిక్షపతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జొన్నలకు 3699 రూపాయల మద్దతు ధర కల్పిస్తుందన్నారు. డివిజన్ పరిధిలో ఆరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జొన్నలను తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు దళారుల వద్దకు వెళ్లకుండా నాణ్యత ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఎకరానికి 10 క్వింటాళ్ల చొప్పున జొన్నలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు కేంద్రానికి వచ్చేటప్పుడు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం వెంట తీసుకొచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, డీసీఎంఎస్ ప్రతినిధి దత్తు పాటిల్, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ రితీరాజ్



**కూకట్పల్లి (ప్రజాబలం ) మే 23 :**సమాజ రక్షణలో నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న సిబ్బంది కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కూకట్పల్లి డీసీపీ రితీరాజ్ (ఐపీస్ ) ఆధ్వర్యంలో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్న పోలీసుల సంక్షేమం కోసం సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు కూకట్పల్లి డీసీపీ రీతిరాజ్ తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో జరిగిన ఈ శిబిరంలో కూకట్పల్లి డివిజన్ పరిధిలోని బాలానగర్, కూకట్పల్లి, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన లా అండ్ ఆర్డర్, అలాగే ట్రాఫిక్ విభాగానికి చెందిన సుమారు 157 మంది పోలీస్ సిబ్బంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ సింధు హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి కీలకమైన పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా పోలీసులలో ఒత్తిడి, జీవనశైలి లోపాలను గుర్తించేందుకు వీలుగా విటమిన్-డి, విటమిన్-బి12, హెచ్‌బిఏ 1సీ, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం వైద్యులు సిబ్బందికి ఆరోగ్య సూత్రాలను, తగిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి, బాలానగర్, అల్లాపూర్ పరిధిలోని సీఐలు, డీఐలు, ఎస్ఐలు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ?అనంతరం డీసీపీ రితీరాజ్, ఐపీఎస్, మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం మానసిక,శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు.అందుకే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో తరచూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయానికి భోజనం చేయడం, యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలి. సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించిన సింధు హాస్పిటల్ బృందానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రామప్ప దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 23 2026 ములుగు** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం భక్తులతో కిటకిటలాడింది సెలవు దినాలు కావడంతో అన్ని ప్రాంతాల నుంచి భక్తులు ఉమా లింగేశ్వర స్వామి దర్శించుకోవడానికి చిన్న పెద్ద తేడా లేకుండా ఎండను సైతం లెక్కచేయకుండా స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ వారు అన్ని విధాలుగా వసతులు ఏర్పాటు చేసి మంచినీటి సదుపాయాలు కల్పించారు

సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రామప్ప దేవాలయ చరిత్ర రామప్పలో గాడ్స్ ని అడిగి తెలుసుకున్నారు భక్తులు స్వామివారి శివలింగాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు దీనితో రామప్ప దేవాలయం అంత శివ నామంతో మార్మోగిపోయింది

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన (ఏ యం సి )చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** వట్పల్లి, మండలం మరవెల్లి,గ్రామంలో నూతనంగా జొన్నల కొనుగోలు కేంద్రం మంజూరు అయినందున , నేడు శనివారం ఫంక్షన్ హాల్ మర్వెళ్ళి లో శ్రీ మతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, మరియు ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు, దళారులు ఇచ్చే తక్కువ ధరకు మోసపోకుండా, ప్రభుత్వ మద్దతు ధర రూ. 3699/- కు అమ్మి లాభం పొందాలని సూచించారు, ఎకరానికి 10 క్విం. మాత్రమే అమ్మవచ్చును. బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి అయినందున, రైతు నేరుగా కేంద్రానికి రావలిసి ఉంటుందని చెప్పారు. రైతులు నిర్వాహకులకు సహకరించి కేంద్రానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఉప అధ్యక్షులు ఈశ్వరయ్య, యూత్ అధ్యక్షులు వెంకట్ పాటిల్, శివచరణ్, మాజీ సర్పంచ్, డైరెక్టర్లు, సర్పంచులు, మాజీ ఎంపీ. టి. సి లు , ప్రశాంత్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు, యూత్, రైతు సోదరులు, (డి.సి యం ఎస్,) నిర్వాహకులు వంశీ , తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన పారిశుద్ధ కార్మికుడు బోడ సాంబయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

### మాజీ జడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 23 26 ములుగు**ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ సిబ్బంది గా పని చేస్తూ పారిశుద్ధ కార్మికులు బోడ సాంబయ్య ఇటీవలే వడదెబ్బతో మృతి చెందగా ఈ రోజు వారి కుటుంబ సభ్యుల పరామర్శించి కార్మికుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీమతి బడే నాగజ్యోతి మాట్లాడుతూ

మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

వడదెబ్బతో మృతి చెందిన బోడ సాంబయ్య రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.4 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియాను అందించాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి,ములుగు మండల పార్టీ మాజీ అధ్యక్షులు సనికొమ్ము రమేష్ రెడ్డి ,ఆకుతోట చంద్రమొగిలి,కోళ్ళ వెంకన్న,ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు బైకని సాగర్,బైకని ఓదెలు, మాజీ సర్పంచులు గండి కుమార్,ఈసం రామ్మూర్తి, కాకి పురుషోత్తం,మాజీ ఎంపీటీసీ అనుముల సురేష్,మరియు పోరిక శ్యామల నాయక్ వెంకటరెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు.





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 23( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక, 99,రోజుల కార్యాచరణలో భాగంగా ఈ రోజు శనివారం సంగారెడ్డి, జిల్లా స్థాయి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, ప్రభుత్వం కేటాయించిన నిధుల సమాచారం, జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, సాధించిన పురోగతిని మంత్రి దామోదర్ రాజనర్సింహపరిశీలించారు.గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాలనుసమర్థవంతంగానిర్వహించామన్నారు.

## ములుగు జిల్లాలో అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ :డి డబ్ల్యుఓ ప్రేమలత.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 23 2026 ములుగు**మహిళా శిశు సంక్షేమ శాఖలోని ఐసిడిఎస్ పథకంలో ములుగు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ వెల్లడిస్తామని శనివారం జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కమిషనరేట్ నుండి అందిన ఆదేశాల ప్రకారం ఈ నియామకాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ గారి అనుమతితో త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని జిల్లా సంక్షేమ అధికారిణి తెలిపారు.

అర్హతలు:

1. వయస్సు: 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
2. విద్యార్హత: ఇంటర్మీడియట్ పాసై ఉండాలి.
3. నివాసం:
   - షెడ్యూల్డ్ ఏరియా (ఎస్టి) అయితే గ్రామ పరిధిలో నివాసి అయి ఉండాలి.
   - నాన్ షెడ్యూల్డ్ ఏరియా అయితే గ్రామ పంచాయితీ పరిధిలో నివాసి అయి ఉండాలి.
   - మున్సిపాలిటీ ఏరియా అయితే సంబంధిత వార్డు నివాసి అయి ఉండాలి.

అంగన్‌వాడీ హెల్పర్లకు: ఖాళీగా ఉన్న చోట ఇంటర్మీడియట్ చదివిన అంగన్‌వాడీ హెల్పర్లు లేనట్లయితే పదవ తరగతి పాసైన వారికి అవకాశం కల్పించబడును.

దరఖాస్తు విధానం:

నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

కావాల్సిన సర్టిఫికెట్లు:

కులం, నివాసం, విద్యార్హతల సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచుకోవాలి. వితంతువులు, దివ్యాంగులైన మహిళలు సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే వెయిటేజీ ఇవ్వబడును.

అర్హులైన మహిళలు త్వరలో రానున్న నోటిఫికేషన్‌ను గమనించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

# తెలంగాణలో వడదెబ్బతో ఒక్కరోజులో 34 మంది మృతి

హైదరాబాద్ తెలంగాణలోని 16 జిల్లాల్లో 46 డిగ్రీలు ఉష్ణోగ్రత దాటింది. రాష్ట్రంలో ఒక్క రోజులో 34 మంది వడదెబ్బతో మృతి చెందారు. మరో నాలుగు రోజులు ఎండ తీవ్రత ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో యువతకు ఉపాధి బాట 25 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన

### జిల్లా కలెక్టర్ బోర్ఖ డే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 23 2026**

ములుగు 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువజన ఠ క్రీడా వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు టాస్క్ సెంటర్‌లో “ఉద్యోగ సాధన -- ప్రతిభకు అవకాశాల అనుసంధానం” అనే అంశంపై శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో ఈనెల 8వ తేదీన వరంగల్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికైన ములుగు జిల్లా అభ్యర్థులకు ఆర్డర్ కాపీలను అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నాయి. తగిన అర్హత, నైపుణ్యాలు కలిగిన స్థానిక యువతీ యువకులకు రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన అవకాశాలు కల్పించడం కోసం ప్రైవేట్ లిమిటెడ్,బహుళజాతి కంపెనీల సహకారంతో త్వరలోనే జిల్లాలో మెగా జాబ్ మేళాను నిర్వహించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఠ క్రీడల అధికారి బి.రామ్ మోహన్, టాస్క్ మేనేజర్ మురళీకృష్ణ, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-23 ( ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### ప్రజా ప్రభుత్వ లక్ష్యాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు

### సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -23 ( ప్రజా బలం ప్రతినిధి)**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం -- బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు. మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లోనూ నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలని అన్నారు.మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు.ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు. అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.

సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# భాష ఏదైనా.. ఫిర్యాదు ఇక సులభం

**హైదరాబాద్ పోలీసుల అమ్ములపాదిలోకి 'ఏఐ కాప్‌రైటర్'**

**దేశంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత బహుభాషా ఫిర్యాదుల నమోదు**

**యాప్ ను ఆవిష్కరించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్**





**ప్రజబలం. హైదరాబాద్, ప్రతినిధి :** పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ హైదరాబాద్ సిటీ పోలీస్ మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషా పరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా ఏఐ కాప్‌రైటర్ అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలో శనివారం ఏఐ కాప్‌రైటర్ యాప్ ను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవిష్కరించారు. దాని పనితీరును పరిశీలించారు.

నగరంలోని 80కి పైగా పోలీస్ స్టేషన్లలో అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, బాధితులు తమ మాతృభాషలో చెప్పే ఫిర్యాదులను పోలీసులు తక్షణమే రికార్డు చేసి, అనువదించుకోవచ్చు.

హైదరాబాద్ వంటి మెట్రో నగరంలో తెలుగు, ఇంగ్లీష్ రాని ఇతర రాష్ట్రాల వలస కార్మికులు, పర్యాటకులు ఫిర్యాదు చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భాష అర్థం కాక ఎఫ్.ఐ.ఆర్ నమోదులో జాప్యం జరగడం, సమాచారం తప్పుగా నమోదవ్వడం వంటి సమస్యలకు ఈ యాప్ స్వస్తి పలకనుంది. 10కి పైగా ప్రధాన భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం ఈ యాప్ సొంతం. ఈ వినూత్న యాప్ ను బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సంస్థతో పాటు ఇంటర్న్ పాగ్రో చందు సహకారంతో హైదరాబాద్ సిటీ పోలీస్ రూపొందించింది.

ప్రధాన అంశాలు:

బహుభాషా సౌలభ్యం: హిందీ, తమిళం, బెంగాలీ, మరాఠీ వంటి 10 భాషల్లో మాట్లాడితే, అది వెంటనే రాతపూర్వక రూపంలోకి మారి, పోలీసులకు అర్థమయ్యే భాషలోకి అనువదించబడుతుంది.

వేగం-కచ్చితత్వం: గంటల తరబడి పట్టే ఫిర్యాదు ప్రక్రియను కేవలం సెకన్లలోనే పూర్తి చేయవచ్చు. అనువాదకుల కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు.

పారదర్శకత: ఫిర్యాదు రికార్డ్ చేసిన అధికారి వివరాలు, సమయం వంటివి ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో నిక్షిప్తమవుతాయి. దీనివల్ల రికార్డులను తారుమారు చేసే అవకాశం ఉండదు.

మల్టీ-పార్టీ లేబులింగ్: బాధితుడు, నిందితుడు లేదా సాక్షులు మాట్లాడే మాటలను వేర్వేరుగా గుర్తించి రికార్డ్ చేస్తుంది.

పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఏఐ ఆధారిత మల్టీలింగ్వల్ కంప్లైంట్ రికార్డర్‌ను అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని హైదరాబాద్ సీపీ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గఅన్నారు. హైదరాబాద్ ఒక గ్లోబల్ సిటీ కావడంతో ఇక్కడ తెలుగు, ఇంగ్లీష్ రాని వలసవచ్చిన ఇతర రాష్ట్రాల వారు, విదేశీయులు ఎందరో ఉంటారు. భాష తెలియకపోవడం వల్ల ఫిర్యాదు చేయడంలో జాప్యం జరగడం లేదా సమాచారం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలకు ఈ యాప్ చెక్ పెట్టనుంది. బాధితుడు తన మాతృభాషలో మాట్లాడితే, ఈ యాప్ దానిని వెంటనే గుర్తించి, అనువదించి, అధికారిక రికార్డుగా మారుస్తుంది. మాట్లాడిన ప్రతి 5 సెకన్లకు సమాచారం అప్‌డేట్ అవుతుంది. ఈ సాంకేతికత వల్ల ముఖ్యంగా వలస కార్మికులు, మహిళలు, వృద్ధులకు పోలీసు సేవలపై భరోసా పెరుగుతుంది. బాధితులు చెప్పే ప్రతి మాటను యథాతథంగా నమోదు చేయడం వల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగి, తద్వారా నిందితులకు శిక్ష పడే అవకాశాలు మెరుగుపడతాయి. దీనివల్ల పోలీసు అధికారులకు టైపింగ్ భారం తగ్గడమే కాకుండా, రికార్డుల నిర్వహణ పద్ధతి ఏకరీతిగా ఉంటుంది." అని ఆయన అన్నారు.

న్యాయం పొందడానికి భాష ఎప్పటికీ అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ ఏఐ కాప్‌రైటర్ ఆధునిక పోలీసింగ్‌లో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని 'స్మార్ట్ పోలీసింగ్' ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడమే హైదరాబాద్ సిటీ పోలీస్ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు సీపీ(క్రైమ్స్ అండ్ సిట్) ఎం.శ్రీనివాసులు, ఐపీఎస్, అదనపు సీపీ(లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్ , డీసీపీ (ఎస్ఎమ్ఐటీ) సీహెచ్ రూపేష్, ఐపీఎస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రమేశ్, బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నగర పోలీసింగ్‌లో కృత్రిమ మేధ జోరు:

ఆధునిక పోలీసింగ్ పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో భాగంగా హైదరాబాద్ సిటీ పోలీస్ ఏఐని విస్తృతంగా వినియోగిస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పనితీరులో మరింత సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో టెక్నాలజీ ఆధారిత పాలనకు ప్రాధాన్యతనిస్తోంది.

ఇందులో భాగంగానే.. సైబర్ క్రైమ్ ఫిర్యాదులను పక్కాగా రూపొందించడానికి ఇప్పటికే 'సి-మిత్ర' లో ఏఐ సాంకేతికతను పోలీస్ శాఖ విజయవంతంగా అమలు చేస్తోంది. అలాగే సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందికి విధులను కేటాయించే ప్రక్రియలో ఏఐను వాడుతోంది. గతంలో ఉన్న మ్యాన్యువల్ పద్ధతుల స్థానంలో ప్రవేశపెట్టిన ఈ ఆటోమేటెడ్ విధానం వల్ల, ఎటువంటి పక్షపాతం లేకుండా సిబ్బందికి పోస్టింగ్‌లు కేటాయించబడుతున్నాయి. ఇది వ్యవస్థలో పూర్తి పారదర్శకతను పెంచుతోంది.

సోషల్ మీడియాలో సమాజ శాంతికి భంగం కలిగించే అంశాలను గుర్తించేందుకు 'సాక్-ఐ' అనే ఏఐ ఆధారిత యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఇది ఆన్‌లైన్ కంటెంట్‌ను నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా, మహిళల, చిన్నారుల భద్రతకు విఘాతం కలిగించే పోస్టులను కనిపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది. తాజాగా ఫిర్యాదుల నమోదు ప్రక్రియను కూడా ఏఐతో అనుసంధానించింది. అందుకు ఏఐ కాప్‌రైటర్ యాప్ ను రూపొందించింది. దీనివల్ల ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు మరింత వేగంగా, క్రమబద్ధంగా నమోదవుతాయి.

## స్వామి వివేకానంద భావజాల స్ఫూర్తితో బాలబాలికలు ఎదగాలి

## ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి



స్వామి వివేకానంద భావజాల స్ఫూర్తితో ఎదిగిన బాలబాలికలు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి మహనీయులవుతారని - ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు.

శనివారం శ్రీరామకృష్ణ సేవా మందిరంలో నిర్వహిస్తున్న బాలసంస్కార్-2026 వేసవి శిక్షణా శిభిరం 9వ రోజు ముఖ్య అతిథిగా ఖాజీపేట ఏసిపి పింగిళి అశోక్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.మొదట సేవాసమితి ప్రతినిధులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి, ప్రభు చైతన్య మరియు కి)యాశీల సభ్యులతో కలిసి, ఏసిపి, పింగిళి ప్రశాం[్రెడ్డి మొదట సేవా సమితి పూజా మందిరంలో మూర్తిత్రయాన్ని దర్శించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.



తర్వాత బాలసంస్కార్ లో పాల్గొన్న బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవితం యువత వెలుగు బాటకు మార్గ దర్శకమని, వారి భావజాల స్ఫూర్తితో ఎదిగిన బాలబాలికలు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి మహనీయులవుతారని, మీరంతా క్రమశిక్షణ, సమయపాలన, నిజాయితీ, నైతిక విలువలు పాటించడం, నిరంతరం నేర్చుకోవాలన్న తపన, పెద్దల యెడ గౌరవం, ముఖ్యంగా జీవితంలో ఏ ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పట్టుదలతో శ్రమిస్తే మీ అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, మీకు జన్మను ప్రసాదించిన తల్లి-తం డు)ల, ఆత్మీయుల మన్ననలు పొందగలుగుతారని అన్నారు.వరంగల్ వాసవి క్లబ్ సౌజన్యంతో బాలసంస్కార్ లో పాల్గొన్న దాదాపు 100 మంది బాలబాలికలకు స్వామీ వివేకానంద 'రోజుకో సూక్తి' పుస్తకాలను బహుకరించడం జరిగింది. సేవా సమితి సభ్యులు పేట శ్రీనివాస్, రామన్న, కె.వి.రావు, సూర్య, విష్ణు, మాతాజీలు, కె. సరోజనమ్మ, చిదర అంజనీ దేవి, పడిదల అనిత, లక్ష్మి రావు, చిర్ర సరోజన, నరేష్, శ్రీకాంత్, రఘు తదితర వాలంటీర్లు పాల్గొన్నారు.



## అవినీతి రహిత పరిపాలనకు ప్రతీకగా నిలిచిన నరేంద్ర మోదీ

**దేశ ప్రజలు, యువత, భారతీయ జనతా పార్టీ వైపు ఆశతో చూస్తున్నారు**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు**

హై(్రాబాద్ మే 23 ;విద్యావంతులు, మేధావులు, యువత, మహిళలు.. ఈరోజు భారతీయ జనతా పార్టీ పనిచేసే విధానాన్ని, గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అందిస్తున్న అవినీతిరహిత, సుపరిపాలనను చూస్తున్నారు. దేశం కోసం నిరంతరం శ్రమించే నాయకుడిగానే కాకుండా, అవినీతి రహిత పరిపాలనకు ప్రతీకగా నరేంద్ర మోదీ గారు నిలిచారు. అదే స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు దేశంలో అందిస్తున్న సుపరిపాలనను ప్రజలు గమనిస్తున్నారు.



అందుకే ఈరోజు దేశ ప్రజలు, ముఖ్యంగా యువత, భారతీయ జనతా పార్టీ వైపు ఆశతో చూస్తున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నాయో ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు, అవినీతి, రాజకీయ అహంకారంతో వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారు.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోందనే భావన ప్రజల్లో బలపడుతోంది.

కొత్త కొత్త ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల డీపీఆర్‌లు తయారు చేస్తూ, ప్రజల సంక్షేమం కన్నా తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారు.

అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని మరింత అప్పుల బారిన పడేస్తూ, ప్రజలపై భారం మోపే పరిస్థితి తీసుకొస్తున్నారు.

రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మక్క, జొన్నతో పాటు ఇతర పంటలను కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇప్పుడు ఆ హామీలను నిలబెట్టుకోలేక రైతులను మోసం చేస్తున్నారు.

రైతులకు సరైన సమాచారం ఇవ్వకుండా, కొనుగోళ్లలో ఆలస్యం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

అందుకే భారతీయ జనతా పార్టీ స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.. ఇప్పటికైనా రైతులను మోసం చేయడం మానుకొని, రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారుఅ

ప్రజలకు కూడా మేం విజ్ఞప్తి చేస్తున్నాం.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత రాజకీయాలను ఇక నమ్మవద్దన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు పన్నెండు సంవత్సరాలుగా దేశానికి అందిస్తున్న నిజాయితీ గల, అవినీతి రహిత పరిపాలనను ఆశీర్వదిద్దాం.

తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి. పారదర్శకతతో కూడిన, అవినీతి రహితమైన, ప్రజల సంక్షేమాన్ని ముందుంచే పరిపాలనను తప్పకుండా అందిస్తామని మేము హామీఇస్తున్నామన్నారు.

### ఐపీఎల్ టికెట్ల బ్లాక్ దందా.. నలుగురి అరెస్ట్

హైదరాబాద్ ఉప్పల్లో ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల బ్లాక్ దందాపై ఎస్ఓటీ పోలీసులు దృష్టి సారించారు. సన్రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనున్న మ్యాచ్ కోసం అధిక ధరలకు టికెట్లు అమ్ముతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూ.1500 టికెట్లను రూ.8వేలకు పైగా, వీఐపీ బాక్స్ టికెట్లను లక్షల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. సీపీ సుమతి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com